
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

నల్లగొండ

5

శుక్రవారం 12 సెప్టెంబరు 2025



గరిష్ఠం 29.0
కనిష్ఠం 22.4

****

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.80 (311.4474)	80,714	55,047
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.30 (4.02)	693.39	633.70
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.423 (43.3532)	45,230	45,985

చికెన్ ధరలు | లైవ్ : రూ.144 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

ప్రభుత్వం అందరికీ ఇచ్చినట్టుగా తమకు నెలనెలా వేతనం ఇస్తున్నప్పటికీ అందరు తీసికెళ్లినట్టుగా తాము తమ వేతనాన్ని కుటుంబ అవసరాలకు ఇంటికి తీసుకెళ్లే పరిస్థితి లేదని వార్డెన్లు చెబుతున్నారు. హాస్టల్ విద్యార్థుల మెస్‌కోసం ఖర్చు పెట్టాల్సి రావడమే అందుకు కారణమంటున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో 104 ఉద్యోగులకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలను సైతం కేటాయించకపోగా, పాత వాహనాలు తుప్పు పట్టడంతో రోడ్డు ఎక్కడలేక మొరాయిస్తున్నాయి.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ, మోత్కూరు)



కమిషనరేట్ కార్యాలయంలో నిరీక్షిస్తున్న 104 ఉద్యోగులు

వేతన జీవుల వెతలు

- హాస్టల్ వార్డెన్లకు ఐదు నెలలు గా అందని మెస్ బిల్లులు
- ఎస్టీ హాస్టళ్లకు 13 నెలలుగా అందని బిల్లులు
- ఉద్దెర పుట్టడం లేదంటున్న వార్డెన్లు
- అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన
- 104 ఉద్యోగులకు ఐదు నెలలుగా వేతనాలు కరువు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హాస్టల్ వార్డెన్ల పరిస్థితి కక్కలేక మింగలేక అన్న సామెతలా మారింది. ప్రభుత్వం నెలల తరబడి బిల్లులు చెల్లించకపోయినా పైకి చెప్పుకోలేక, బాధను భరించలేక నానా అవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచామని చెబుతున్నా, నెల నెలా చెల్లించకపోతే ఎలా అని హాస్టల్ వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బియ్యం మాత్రమే ప్రభుత్వం అందిస్తుంది..

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల విద్యార్థులకు భోజనం అందించడానికి ప్రభు త్వం బియ్యం మాత్రమే పౌరసరఫరాలశాఖ ద్వారా సరఫరా చేస్తుంది. మిగతా కిరాణ, కూరగాయలు, పాలు, పెరుగు తదితర సరుకులన్నీ వార్డన్లే కొని తెచ్చి పెట్టాలి. హాస్టల్ నిర్వహణ అంటే ఫినాయిల్, యాసిడ్‌లు, చీపుర్లు లాంటివి కొనడానికి, స్కావెంజర్‌ను ఏర్పాటు చేసి మరుగుదొడ్లు శుభ్రం చేయించడంలాంటి వాటికి వార్డెన్లే ముందుగా ఖర్చు పెట్టి ప్రభుత్వ నిర్వహణ ఖర్చులు ఇచ్చినప్పుడు తీసుకోవాల్సి ఉంటుంది.

విద్యార్థుల మెస్ చార్జీలు ఇలా..

3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.1,330లు, 8,9,10 తరగతుల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.1540, కళాశాల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.2100 చొప్పున ప్రభుత్వం మెస్ చార్జీలు చెల్లిస్తుంది. మూడో తరగతి నుంచి ఏడు తరగతుల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రూ.150, హైస్కూల్ (8, 9, 10 తరగతుల) విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి 200 చొప్పున కాస్మోటిక్ చార్జీలు ఇస్తారు.

ఉమ్మడి జిల్లాలో 260 హాస్టళ్లు ...

జిల్లాలో ఎస్సీ ప్రీమెట్రిక్ (హైస్కూల్ స్థాయి) హాస్టళ్లు 18, పోస్ట్‌మెట్రిక్ (కళాశాల) హాస్టళ్లు 2, బీసీ ప్రీమెట్రిక్ 9, పోస్ట్ మెట్రిక్7, ఎస్టీ ప్రీమెట్రిక్ 6, పోస్ట్ మెట్రిక్ 2, మొత్తం 44 హాస్టళ్లు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో ఎస్సీ ప్రీమెట్రిక్ 45, పోస్టు మెట్రిక్ 15, బీసీ ప్రీమెట్రిక్ 25, పోస్ట్ మెట్రిక్ 21, ఎస్టీ ప్రీమెట్రిక్ 18, పోస్ట్ మెట్రిక్ 11, మొత్తం 135 హాస్టళ్లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఎస్సీ ప్రీమెట్రిక్ 30, పోస్ట్ మెట్రిక్ 6, బీసీ ప్రీమెట్రిక్ 15, పోస్ట్ మెట్రిక్ 9, ఎస్టీ ప్రీమెట్రిక్ 13, పోస్ట్ మెట్రిక్ 8, మొత్తం 81 హాస్టళ్లు ఉన్నాయి.

నెలలతరబడి బిల్లులు అందక ..

ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రతీ నెల ముందుగానే హాస్టళ్లకు బియ్యం సరఫరా చేస్తుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాత్రి డిన్నర్ వంటలకు కావాల్సిన సరుకులన్నీ వార్డెన్లే కొని తెచ్చిపెట్టాలి. తర్వాత ప్రభుత్వం నుంచి బిల్లు తీసుకోవాలి. ఎస్సీ, బీసీ హాస్టళ్లకు ఐదు నెలల (మార్చి, ఏప్రిల్, జూన్, జూలై, ఆగస్టు) బిల్లులు అందలేదని పలువురు వార్డెన్లు చెప్పారు. ఎస్టీ హాస్టళ్ల వార్డెన్లకు 14 నెలల (2024 జూన్ నుంచి ఇప్పటి వరకు) బిల్లు రావాల్సి ఉందని చెబుతున్నారు....

- మిగతా 6వ పేజీలో...

తీగ లాగితే డొంక కదిలింది



- రూ.8.75కోట్ల బిల్లుల ఫైల్ తిరస్కరణ
- గొర్రెల కొనుగోళ్లలో సక్రమంగా లేని డాక్యుమెంట్లు
- అత్యధికంగా దళారుల నుంచే కొనుగోలు చేసినట్లు అంచనా
- 50 యూనిట్లకు పైగా గొర్రెల కొనుగోళ్లపై అవినీతి మరక
- బిల్లులకోసం జోరుగా పైరవీలు చేస్తున్న అక్రమార్కులు

గొర్రెల కొనుగోళ్లలో అక్రమాలు తీగలాగితే డొంక కదిలిన తీరులో ఒక్కోటి బయటకు వస్తున్నాయి. దళారులే రైతుల పేరిట యూనిట్లను కొనుగోలు చేయడం, దీనికితోడు అక్రమాలకు పాల్పడటం బయటకొచ్చింది. వీటికితోడు కొనుగోళ్ల డాక్యుమెంట్లు సరిగా లేకపోవడంతో రూ.8.75 కోట్ల బిల్లుల ఫైల్‌ను తిరస్కరించారు. అయితే ఈ బిల్లుల కోసం అక్రమార్కులు జోరుగా పైరవీలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదిక ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గొర్రెల కొనుగోళ్లపై అవినీతి మరకపడింది. రెండున్నర నెలల క్రితం నల్లగొండ జిల్లాలో పశుసంవర్ధకశాఖ అధికారులు రూ.6కోట్ల బిల్లులను చెల్లించారు. వారంతా రైతులు కావడంతోనే బిల్లులు చెల్లించామని పశుసంవర్ధక శాఖ అధికారులు నివేదికను రూపొందించారు. మరో 50 యూనిట్లకుపైగా గొర్రెల కొనుగోళ్ల విషయం మాత్రం దళారుల నుంచే కొనుగోలు చేశారనేది తేటతెల్లం అయింది. ఇందుకు సంబంధించి డాక్యుమెంట్లు సక్రమంగా లేకపోవడంవల్లే ఆ బిల్లులు నిలిపివేసినట్లు తాజాగా పశుసంవర్ధకశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో రూ.8.75కోట్లకు పైగా బిల్లులను తిరస్కరించారు. దీంతో గొర్రెల కొనుగోళ్లలో అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. ఏసీబీతోపాటు ఈడీ అధికారులు, కాగ్ నివేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ చేసిన విషయం తెలిసిందే. దీంతో నల్లగొండ జిల్లాకు చెందిన ఓ ప్రభుత్వ అధికారినిసైతం అరెస్టు చేయడం,దీంతో ఆయన చెప్పిన విషయాల ఆధారంగా ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తుచేస్తే తవ్వే కొద్ది అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. గత బీఆర్‌ఎస్ హయాంలో 2017నుంచి గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం అప్పట్లోనే అభాసుపాలుకావడం ఆరోపణలు ఎదుర్కోవడంతో అనేక ఆటంకాల మధ్య కొనసాగింది.

బిల్లులను నిలిపి వేశాం

డాకుమెంట్లు సరిగా లేకపోవడంతో బిల్లులను నిలిపివేశాం. రూ.6కోట్ల బిల్లులను మాత్రం డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాతే చెల్లించాం. మిగతా డాక్యుమెంట్లు అన్ని సక్రమంగా లేకపోవడంతో బిల్లులు చెల్లించడంలేదు. ఇక 50 యూనిట్లకు సంబంధించిన బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ డ్యాకుమెంట్లను పరిశీలిస్తే తప్పులు ఉన్నట్లు తేలడంతో ఆపేశాం. నిబంధనల ప్రకారమే బిల్లులు చెల్లిస్తాం.

- రమేష్, జిల్లా పశుసంవర్ధకశాఖ, జేడీ నల్లగొండ

పెండింగ్ బిల్లుల కోసం జోరుగా పైరవీలు

ప్రస్తుతం పశుసంవర్ధక శాఖతోపాటు ఉన్నతాధికారుల వద్ద 50 యూనిట్లకుపైగా బిల్లులు చెల్లించాల్సిన ఫైల్ పెండింగ్‌లో ఉంది. గత ప్రభుత్వ హయాంలో గొర్రెల ధరలు పెరగడంతో ఒక్కో యూనిట్ ధరను రూ.1.75లక్షలకు పెంచారు. దీంతో ఆ 50యూనిట్లకు పైగా ఉన్న బిల్లు రూ.8.75కోట్లు ఈ బిల్లుకోసం దళారులు, అక్రమార్కులు పెద్ద ఎత్తున పైరవీలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే తిరిగి ఏసీబీ దూకుడుతో ఈ బిల్లుల చెల్లింపు వల్ల సమస్యలు వస్తాయని భావిస్తున్న అధికార యంత్రాంగం ఆ ఫైల్‌ను పక్కన పెట్టడమే కాకుండా డాక్యుమెంట్లను కూడా పూర్తిస్థాయిలో పరిశీలించగా అందులో పూర్తి లోపాలు ఉన్నట్లు గుర్తించారు. దళారులే రైతుల పేరిట యూనిట్లను కొనుగోలు చేయడం, దీనికితోడు...

- మిగతా 8వ పేజీలో...

బావలు సయ్యా..
మరదలు సయ్యా!

- సైసై.. రింబోలా... రింబోలా... రింబోలా
- ప్రతి ఈవెంట్‌లోనూ ఆ సార్‌ది అదే పాట, అదే ఆట
- ఇదీ ఓ ట్రైనింగ్ సెంటర్‌లో పరిస్థితులు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో



నల్లగొండ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి):నిరుద్యోగులైన మహిళలకు శిక్షణ ఇప్పించి వారికి బ్యాంకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాల్సిన ఓ శిక్షణకేంద్రం వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. నెల రోజు ల శిక్షణ ఆరంభమై, చివరికి సర్టిఫికెట్లు తీసుకునే వరకూ ఇబ్బందులు తప్పడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. శిక్షణ ముగిసిన తర్వాత సదరు సార్ ఓ ఈవెంట్‌లా నిర్వహించి ప్రతీ ఈవెంట్‌లోనూ బావలు సయ్యా... మరదలు సయ్యా.... సైసై.. రింబోలా... రింబోలా... రింబోలా.... అనే పాటను పెట్టించి మహిళలను ఒత్తిడికి గురిచేసి తనతో ఆడిపాడాలంటూ వారితో డ్యాన్స్‌చేసి ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. తాము డ్యాన్స్ చేయలేమని చెబితే సర్టిఫికెట్లు ఇవ్వబోమని, రుణాలు రావని బెదిరించి వారు డ్యాన్స్ చేసేలా భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఆ సార్ చేసిన డ్యాన్స్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

మహిళలను వేధిస్తున్నట్లు..

జిల్లాకేంద్రంలోని ఓ ప్రధాన బ్యాంకుకు అనుబంధంగా కొనసాగుతున్న ట్రైనింగ్ సెంటర్‌లో మహిళలను లైంగికంగా వేధిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఆ ట్రైనింగ్ సెంటర్‌లో పనిచేసే మహిళా ఉద్యోగితోపాటు ట్రైనింగ్ కోసం వివిధ గ్రామాల నుంచి వచ్చే మహిళలను కూడా వేధిస్తున్నట్లు తెలిసింది. తిరిగి ఎవరైనా మహిళలు నిలదీస్తే వారిని టార్గెట్ చేసి పోలీసుస్టేషన్‌లో తప్పుడు కేసులు పెడుతున్నట్లు సమాచారం. గతంలో పనిచేసిన పలువురు డైరెక్టర్లు కూడా శిక్షణకు వస్తున్న మహిళలపై వేధింపులకు పాల్పడిన సందర్భాలూ ఉన్నాయి. మహిళల తో అసభ్యంగా మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వినికిడి. ఇదే విషయంపై ఇబ్బందులు ఎదురుకున్న మహిళ సమీప బంధువుకు తెలియజేయడంతో నాలుగు రోజుల క్రితం ట్రైనింగ్ సెంటర్‌కు వచ్చి అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని చితకబాదినట్లు తెలిసింది. బుధ, గురువారాల్లో సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. అయితే పోలీసులు మాత్రం తమకు ఇంకా ఫిర్యాదు రాలేదని, వస్తే విచారణ చేస్తామని పేర్కొంటున్నారు. షీటీమ్ వద్ద కూడా ఫిర్యాదు ఉన్నట్లు సమాచారం. అయితే పోలీసులు నిర్ధారణ చేయడం లేదు.

ప్రభుత్వ భిక్ష కాదు.. విద్యార్థుల హక్కు

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్



కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు

నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్కాలర్‌షిప్పులు ప్రభుత్వ భిక్ష కాదు.. విద్యార్థుల హక్కు అని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్లగొండ నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి కావొస్తున్నా, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇంత వరకు విడుదల చేయకపోవడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ మౌనేశ్వర్ చారి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శివ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షుడు హనుమాన్‌చారి, శంకర్, విజయ్, సాయి, శివ, పరమేశ్వర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరులో ఆందోళన నిర్వహిస్తున్న రైతులు

అదును దాటుతోంది సారూ..

- యూరియా దొరకక రైతుల ఇబ్బందులు
- రోజుల తరబడి సొసైటీ చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన
- పీఏసీఎస్‌ల వద్ద గంటల తరబడి క్యూలైన్‌లో బారులు

యూరియా కొరత తీరడంలేదు. అదును దాటుతున్నా యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సొసైటీల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడుతున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో నిల్చొని యూరియా తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

7



మఠంపల్లిలో యూరియా కోసం ఎగబడుతున్న రైతులు

సైన్స్ సెమినార్లతో శాస్త్రీయ దృక్పథం



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న వనం లక్ష్మీపతి

నల్లగొండటౌన్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి):శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను సైన్స్ సెమినార్‌ల ద్వారా తెలుసుకొంటూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకొని బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి అన్నారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్, టెక్నాలజీ మ్యూజియం బెంగళూరు, ఎస్‌సీఈఆర్‌టీ ఆదేశాల మేరకు గురువారం డైట్ క ళాశాలలో 'క్యాంటమ్‌ఏజ్' అనే అంశంపై నిర్వహించిన సైమినార్‌లో ఆయన మాట్లాడారు. సైన్స్ సెమినార్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కుక్కల దత్తత కార్యక్రమం రేపు

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నారాయణ అమిత్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నారాయణ అమిత్

నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 13వ తేదీన కుక్కల దత్తత కార్యక్రమం నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) నారాయణ అమిత్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలి కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృష్ట్యా అవగాహనతోపాటు, వ్యాక్సినేషన్, కుక్కలపట్ల ప్రేమ, దయ చూపించే వారికి జిల్లాలో కుక్కల దత్తత కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 13న రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ సమీపంలో ఉన్న రామగిరి మునిసిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వివరించారు. కుక్కల దాడుల నివారణలో భాగంగా జిల్లాలో యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపడ్తామన్నారు. ఇదే తరహాలో మిర్యాలగూడలో సైతం రూ.50లక్షలతో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఇటీవల మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ శంకుస్థాపన చేశారని చెప్పారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వ్యాక్సినేషన్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు వారాల క్రితం దేవరకొండ డివిజన్‌లో చేపట్టిన అవగాహన కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నల్లగొండ మునిసిపాలిటీలోని రామగిరి మున్సిపల్ పార్క్‌లో 13వ తేదీ ఉదయం 7 గంటలకు కుక్కల దత్తత కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కుక్కలను దత్తత తీసుకోవాలన్నారు. కుక్కలు కావాల్సిన వారు మునిసి పల్ కమిషనర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 40వేల కుక్కలు ఉన్నట్లు తెలిసిందని, మరోసారి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో ఎన్ని కుక్కలు ఉన్నాయో తెలియజేస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉండాలి

మండల స్పెషల్ ఆఫీసర్, డీఈవో



విద్యార్థులతో ఆంగ్లం చదివిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి

హాలియా, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉంటూ హాస్టల్‌లో ఉండే పిల్లలను తమ సొంత బిడ్డల్లాగా చూసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి, అనుముల మండల స్పెషల్ ఆఫీసర్ భిక్షపతి వార్డెన్లకు సూచించారు. గురువారం హాలియాలోని ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్లు, కేజీబీవీ, కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉపకేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకొని కూరగాయలు, ఆకుకూరల మొక్కలు నాటాలని, వాటి ద్వారా వచ్చిన ఆకు కూరలు, కూరగాయలను వంటకు ఉపయోగించాలన్నారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో పాఠాలు చదివించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 7వ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయనవెంట మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, హాస్టల్ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

7

స్తూపం ఆవిష్కరణను
విజయవంతం చేయాలి

- పీసీసీ మాజీ అధ్యక్షుడు వీహెచ్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే సామేల్





చుక్క నీరు లేక, పిచ్చిమొక్కలతో నిండిన రాజాపేట కొత్త చెరువు

అంతటా అతివృష్టి...

ఇక్కడ అనావృష్టి

నిండని చెరువులు వెలవెలబోతున్న బావులు

రాష్ట్రంలో వరదలు వచ్చి అతి వృష్టి నెలకొంటే.. ఇక్కడ మాత్రం వర్షాల్లేక అనావృష్టి నెలకొంది. చెరువుల్లో చుక్క నీరు లేక, బోరు బావుల్లో భూగర్భజలాలు పడి పోయి రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. వరిసాగు విస్తీర్ణం తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించా ల్సిన దుస్థితి నెలకొంది.

- (ఆంధ్రజ్యోతి-రాజాపేట)

రాజాపేట మండలంలో రైతులు నిత్యం నీటి బాధ లను ఎదుర్కొంటూనే ఉన్నారు. మండలంలో 10 చెరు వులు, 100కు పైగా కుంటలు ఉన్నాయి. మండలంలోని బొందుగుల, సోమారం, కుర్రారం, జాల, సింగారం, నెమిల, దూదివెంకటాపూర్, బేగంపేట, రాజాపేట, పాముకుంట గ్రామాల్లో చెరువులు ఉన్నాయి. మండలం లోని చెరువుల్లో సింగారం, జాల మినహా మిగతా చెరు వుల్లో ఎక్కడా చుక్క నీరు చేరలేదు. మండలంలో సాధా రణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. రెండు మూడే ళ్లుగా మండలంలో వర్షాలు సకాలంలో పూర్తిస్థాయిలో కురువడం లేదు.

రైతులు పంటలు పండక ఆర్థికంగా నష్టాలపా లవుతున్నారు. ఈసారైనా వర్షాలు కురిసి పంటలు బాగా పండి ఆర్థికంగా నిలదొక్కు కుంటామనుకున్న రైతులకు నిరాశే మిగిలింది.

మండలంలో వర్షాలు పడకపోవడంతో పంటల సాగు విస్తీర్ణం గతం కంటే పూర్తిగా తగ్గింది. అధికంగా వరి సాగు చేసే రైతులు నీరు లేక పోవడంతో బోరు, బావుల్లో భూగర్భజలా లు అడుగంట డంతో వరిసాగు విస్తీర్ణం తగ్గించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించారు. పత్తి పంటను అధి కంగా సాగు చేశారు. ఇతర ఆరుతడి పంటల సాగు అసలే కనిపించడంలేదు. వర్షాలు కురవకపోవడంతో పంటల సాగుకు అదునుదాటి పోవడంతో కంది, మొక్క జొన్న, నువ్వుల పంటల సాగు జాడే లేదు. భూగర్భజ లాలు అడుగంటుతుండటంతో రైతులు సాగుచేసిన వరి పంటలకు నీరందక ఎండిపోతున్నాయి.

ఎగువన కురిసిన వర్షాలతో నిండిన చెరువులు

రాజాపేట మండలానికి ఎగువన ఉన్న సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలంలో తుఫాను ప్రభావంతో వర్షాలు అధికంగా కురిశాయి. దీంతో దిగువనున్న మండలంలోని సింగారం రెడ్డి చెరువు, మల్లగూడెం, జాల చెరువులు నిండి పారుతున్నాయి. కుర్రారం చెరు వులో కొంత మేరకు నీరు చేరింది. అదేవిధంగా తుర్క పల్లి మండలంలోని గంధమల్ల చెరువు ఎగువన కురి సిన వర్షాలతో నిండడంతో దిగువనున్న బేగంపేట వాగు ద్వారా ప్రవహించి కొలనుపాక, ఆలేరు, గుండాల మీదుగా బిక్కేరులో కలిసింది. అయినప్పటికీ వాగుకు అటు ఇటూ 200 మీటర్లకు మించి నీటి ఊటలు పెరగ డంలేదు. గంధమల్ల అలుగుపారినా రాజాపేట మండ లానికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు.



ఎండిపోయిన మండలంలోని చల్లూరులోని బావి

పొలాలకు నీరందడం లేదు



వర్షాలు కురుస్తాయనే ఆశతో సాగు చేశాం. మూడు ఎకరాల్లో వరిసాగుచేశా. ఎకరానికి సుమారు రూ.15వేల నుంచి రూ.20 వేలు ఖర్చు చేశా. చెరువులు నిండకపో వడం, వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో బోరు, బావులలో నీరు అడుగంటిపోతోంది.

ముక్కెర నాగేశ్వర్ రెడ్డి, రైతు, కుర్రారం

చెరువులను నింపాలి



అంతటా అతివృష్టి నెలకొనగా, మండలంలో అనావృష్టి నెలకొంది. ఎగువన కురిసిన వర్షాలతో రెండు చెరువులు నిండాయి. మిగతా చెరువులన్నీ చుక్కనీరు లేక ఎడారిగానే ఉన్నాయి. మండలంలోని చెరువులను నింపేందుకు అధికా రులు, నాయకులు దృష్టిసారించాలి.

ఎ.జశ్వంత్, జలసాధన సమితి కన్వీనర్, రాజాపేట

వేతన జీవుల వెతలు

(5వ పేజీ తరువాయి)

నిర్వహణ ఖర్చులకు ఇచ్చే డబ్బులు కూడా ఇవ్వడంలేదన్నారు. ఒకటి, రెండు నెలలు అంటే ఉద్దెర తెచ్చి పెట్టొచ్చు. కానీ నెలల తరబడి బిల్లులు ఇవ్వకపోవ డంతో కిరాణ దుకాణాలు, ఇతర చోట్ల అరువు ఇవ్వడం లేదని, జీతం డబ్బులు పెట్టి హాస్టళ్లను నడపాల్సి వస్తోందని వార్డెన్లు ఆవేదన చెందుతున్నారు. పార్ట్‌టైం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా నెలనెలా వేతనాలు రాకపోవడంతో వారు కూడా అవసరాలకు అడిగితే తామే చేబదులుగా ఎంతో కొంత ఇవ్వాల్సి వస్తున్నదంటు న్నారు. ఇప్పటికీ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు రాలేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వార్డెన్లు కోరుతున్నారు.

ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉంది

బడ్జెట్ వచ్చిన మేరకు హాస్టళ్ల బిల్లులు చేసి పంపాం. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే చెల్లిస్తాం.

శ్యాంసుందర్, ఎస్సీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి జిల్లా అభివృద్ధి అధికారి, యాదాద్రి భువనగిరి

ఐదు నెలలుగా ఆర్థిక ఇబ్బందులు

నల్లగొండ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కొన్నాళ్లుగా ఉద్యోగ భద్రతతో పాటు జీతాల సమస్యపై 104ఉద్యోగులు ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తిచేశారు. ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో సుమారు 230మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఒక ఉద్యోగికి రూ.20వేల లోపు మించి వేతనాలు ఇవ్వడంలేదు. దీనికి తోడు ఉద్యోగులకు ప్రతీనెల జీతాలు చెల్లించకుండా ఆలస్యం చేస్తున్నారు. ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా సతమతమవుతున్నాయి. వీరికి వేతనాలు కమిషనరేట్ నుంచి రావాల్సి ఉంది. అయితే బడ్జెట్ కొరత కారణంగా ఇప్పట్లో వేతనాలు చెల్లిం చలేమంటూ ప్రభుత్వం స్పష్టంచేయడంతో ఉద్యోగులంతా సతమతమవుతున్నారు. వాహనాలు సైతంలేక పోవడంతో వారందరినీ పీహెచ్‌సీలలో పలు విభాగాల్లో పనులు కేటా యించి వారితో చేయిస్తున్నట్లు సమాచారం.

తీవ్ర పనిభారంతో ఇబ్బందులు

104 ఉద్యోగులపై తీవ్ర పనిభారం పడుతోంది. వాస్తవా నికి వారు వాహనాల్లో తిరుగుతూ పనిచేయాల్సి ఉండేది. గతంలో ఒక్కో వాహనంలో ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియ న్‌తో పాటు ఆపరేటర్, డ్రైవర్ ఉండేవారు. ఏడాదిన్నర వరకు నల్లగొండ జిల్లాలో 11వాహనాలు, సూర్యాపేట జిల్లాలో 6, యాదాద్రి భువనగిరి జిల్లాలో 8 వరకు నడిపే వారు. ప్రస్తుతం ఒక్క వాహనం నడవడంలేదని ప్రజలు పేర్కొంటున్నారు. 104 వాహనంలో ఉండాల్సిన ఉద్యోగులు డీఎంహెచ్‌వో కార్యాలయంలో, మలేరియా, ఎన్‌సీడీ విభా గాల్లో పనిచేస్తున్నారు. వీరందరూ రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే పూర్తిబాధ్యతలు వహిస్తూ పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులు చిన్నచూపు చూడటమే కాకుండా వారికి అదనపు పనులు చెబుతున్నట్లు ఆరోపణలు వినిపి స్తున్నారు. ఫార్మసిస్టులకు రూ.20వేల జీతం ఉండగా సెక్యూరిటీ గార్డులకు రూ.12వేలు, ల్యాబ్ టెక్నీషియన్ రూ.17వేల చొప్పున జీతం చెల్లిస్తున్నారు. ఇక ఆపరేటర్లు కూడా అదే పరిస్థితి. ఐదు నెలలుగా వేతనాలు రాకపోవ డంతో వారి కుటుంబాలకు ఆర్థికఇబ్బంది తలెత్తడంలేదు. తక్షణమే వేతనాలు చెల్లించకపోతే వారు ఆందోళన కార్య క్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై చిన్నచూపే

ఏళ్ల తరబడి ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సంబంధిత శాఖపై ఎంతో నమ్మకంతో పనిచేస్తున్న 104 ఉద్యోగులపై మొదటి నుంచి చిన్న చూపు చూస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఎక్కువ పనిచెబుతూ జీతాలు మాత్రం చెల్లించకపోవడం గమనార్హం. జిల్లాస్థాయి అధికా రులు సైతం దాదాపు 230 మంది ఆర్థిక సమస్యలు, ఇబ్బందులను రాష్ట్ర కమిషనరేట్‌కు తీసుకవెళ్లి సకాలంలో వేతనాలు చెల్లించేలా చూడాల్సి ఉన్నా, ఆ వైపుగా చర్యలు తీసుకోవడంలేదు. ఎవరైనా 104 ఉద్యోగులు ప్రశ్నిస్తే వారిపై ఉన్నతాధికారులు, వారిపై ఉద్యోగులు కక్షసాధింపు ధోరణి అవలంబిస్తున్నట్లు ఉద్యోగులు వాపోతున్నారు. వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై కనీసం మానవతా దృక్పథంతో వ్యవహరించి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవా ల్సింది పోయి ఐదు నెలలుగా వారిని నానా ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసింది. రాష్ట్ర కమిషనరేట్ సైతం తెలం గాణలోని 1100 మంది 104 ఉద్యోగుల సమాచారం ఉండ టంతోపాటు వారి వేతనాలు ఆగిపోయిన విషయం తెలిసి నప్పటికినీ ఏమాత్రం స్పందించడం లేదని స్పష్టం అవు తుంది. ఇప్పటికైనా వేతనాలు చెల్లించి ఆదుకోవాలని 104 ఉద్యోగులు వేడుకుంటున్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో నిలిచిన బ్యాంక్ సేవలు



కాలిపోయిన ఎంసీబీలు

శాలిగౌరారం, సెప్టెంబరు 11 (ఆంధ్ర జ్యోతి): నల్లగొండ జిల్లా శాలిగౌరారంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో గురువారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో బ్యాంక్ సేవలు నిలిచాయి. బ్యాంక్ భవనం మీద ఉన్న సిగ్నల్ యాంటినా(టవర్) పక్కన ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో షార్ట్ సర్క్యూట్ అయ్యి బ్యాంక్‌లోని ఎంసీబీ బాక్స్ పూర్తిగా కాలిపోయింది. బ్యాంక్‌లో దట్టమైన పొగలు కమ్ముకొన్నాయి. వెంటనే సిబ్బంది అప్రమ త్తమై సబ్‌స్టేషన్‌కు సమాచారం అందించ డంతో విద్యుత్‌సరఫరా నిలిపివేశారు. ఈ ప్రమాదంతో బ్యాంక్ సేవలకు అంతరాయం ఏర్పడింది. బ్యాంక్ మేనేజర్ నల్లగొండలో సమావేశానికి వెళ్లినట్లు సిబ్బంది తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

చిలుకూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని ఆర్లెగూడెం శివారులో గురువారం గుర్తు తెలి యని మృతదేహం లభ్యమైంది. ఎస్‌ఐ సురే ష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సుమారు 50 నుంచి 55 ఏళ్ల వయస్సున్న మహిళగా గుర్తించినట్లు తెలిపారు. ఆమె మరణించి సుమారు మూడు రోజులు అయి ఉండవ చ్చని భావిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆన వాళ్లు తెలిసిన వారు చిలుకూరు పోలీస్‌స్టేష న్‌లో సంప్రదించాలని ఎస్‌ఐ కోరారు.

అల్పాహారం తిని విద్యార్థులకు అస్వస్థత

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్ర జ్యోతి) : నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో అల్పాహారం తిని కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గుర య్యారు. ఉదయం అల్పాహారం తిని కడుపు నొప్పితో ఇబ్బందిపడటంతో పాఠశాల యజ మాన్యం పాఠశాల వ్యానులో దేవరకొండలోని ప్రధానబ్రాంచ్‌కి తరలించి చికిత్సఅందించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉంది.

గ్యాస్ సిలిండర్ల పట్టివేత

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో ప్రభుత్వ సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా రీఫిల్ చేసి విక్రయి స్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. పట్టణ కేం ద్రంలోని రత్నానగర్‌కు చెందిన తడకమళ్ల రామలింగం ప్రభుత్వ సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల నుంచి చిన్నసిలిండర్లకు రీఫిల్ చేసి విక్రయి స్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. 13గ్యాస్‌సిలిండర్లు, వేయి ంగ్‌మిషన్ స్వాధీనంచేసుకుని రామలింగంపై కేసు నమోదుచేసినట్లు సీఐ తెలిపారు.

మూసీ ప్రాజెక్టు గేట్ల మూసివేత

కేతేపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో తగ్గింది. 693.39 క్యూసెక్కులకు ఇన్‌ఫ్లో పడిపోవడంతో అడుగు మేర ఎత్తి ఉంచిన ప్రాజెక్టు 8 నెంబరు క్రస్ట్ గేట్‌ను గురువారం పూర్తిగా మూసివే శారు. ప్రాజెక్టు నీటిమట్టాన్ని 645అడుగుల గరిష్ట స్థాయికి చేర్చి, కుడి, ఎడమ కాల్వలకు 573. 48క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం: ఎస్పీ



పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను దహనం చేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే తమ లక్ష్యమని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకున్న రూ.52ల క్షల విలువైన 207.056 కిలోల గంజాయి నిల్వలను కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గుమ్మళ్లబావి శివారులోని ఫైరింగ్ రేంజ్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా, విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గట్టి నిఘాతో వివిధ ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన 18 కేసులకు సంబంధించి 207.056 కిలోల గంజాయి, 118 గంజాయి చెట్లు, 173 మత్తు ట్యాబ్లెట్లను సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు దహనం చేశా మన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తులో విచక్షణ లేకుండా నేరాలకు పాల్పడుతున్నారని రోడ్డు ప్రమాదాలు, ఇతర నేరాలకు కారణమవుతూ కుటుంబ సభ్యులకు దుఃఖాన్ని మిగిలిస్తున్నారని ఆవేదన చెందారు. యువతను మత్తు నుంచి వదిలించేందుకు ఇప్పటికే మిషన్ పరివర్తన, ఆర్‌ఆర్‌ఆర్ పేరిట అవగాహన సదస్సులు నిర్వహించామని ఎస్పీ తెలి పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమ నిస్తుండాలని సూచించారు. గంజాయి విక్రయం, రవాణా సమాచారం తెలిస్తే టోల్‌ఫ్రీ నెంబర్ 8712670266 నెంబర్‌కు చెప్పాలన్నారు. చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఏఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ నాగరాజు, ఎస్‌ఐ దగ్గుల క్రాంతికు మార్‌తో పాటు వివిధ స్టేషన్ల ఎస్‌ఐలు ఉన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు



దేవరకొండలో వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ మౌనిక

దేవరకొండ, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఉభయ తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకలో వందకు పైగా చోరీలకు పాల్పడిన దొంగను నల్లగొండ జిల్లా దేవరకొండ పోలీసులు అరెస్టుచేశారు. నిందితుడి నుంచి రూ.2.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. గురువారం దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా కల్యాణదుర్గం మండలం కమన్‌చెట్ల వీధికి చెందిన పిట్ల గంగాధర్ అలియాస్ సాంబ తొమ్మిదో తరగతి వరకు చదివాడు. 12ఏళ్ల క్రితం తండ్రి మృతి చెందడంతో చదువు మానేసి కూలి పని చేస్తూ తల్లితో కలిసి ఉంటున్నాడు. పలు వ్యసనాలకు బానిసైన గంగాధర్ జూదం, బెట్టింగ్‌లకు పాల్పడేవాడు. ఇందుకు అవసరమైన నగదు కోసం తాళం వేసిన ఇళ్లను పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రివేళలో దొంగతనాలకు పాల్ప డుతుండేవాడు. ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన దేవరకొండ హనుమాన్‌న గర్ కాలనీకి చెందిన రాపోతు రమేష్ ఇంటి తాళాలు ధ్వంసం చేసి 2.2 తులాల బంగారం, రూ.6 లక్షల నగదును అపహరించాడు. బాధితుడు రమేష్ దేవరకొండ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసు కొని విచారణ ప్రారంభించారు. నిందితుడు దేవరకొండలో చోరీ చేసిన రూ.6లక్షల నగదులో రూ.2.50 లక్షలు దేవరకొండ ఖిల్లాలోని పార్కులో దాచి ఉంచి అనంతపురం వెళ్లిపోయాడు. దాచిన నగదును తీసుకెళ్లేందుకు గురువారం దేవరకొండకు చేరుకున్నాడు. స్థానికంగా తనిఖీలు నిర్వహి స్తున్న సీఐ వెంకటరెడ్డి బృందం ఖిల్లా పార్కులో అనుమానాస్పదంగా తిరు గుతున్న గంగాధర్‌ను విచారించగా చోరీ విషయాలు వెల్లడించినట్లు ఏఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి రూ.2.50 లక్షలను స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. గంగాధర్‌పై తెలంగాణలోని అచ్చంపేట, మహబూబ్ నగర్, అనంతపూర్, కర్ణాటక రాష్ట్రాల్లో 100పైగా చోరీ కేసులు ఉన్నాయని ఏఎస్పీ పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసిన దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి, ఎస్‌ఐలు నారాయణరెడ్డి, మౌనిక, కానిస్టేబుళ్లు సతీష్, అంజయ్య, సింహాద్రి, చాంద్‌పాషాను ఏఎస్పీ అభినందించారు.

లైంగికదాడి కేసులో నిందితుడికి 21 ఏళ్ల జైలు

● *తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకలో 100కు పైగా చోరీ కేసులు*

నల్లగొండ క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): బాలికను పెళ్లి చేసుకుం టానని నమ్మించి లైంగికదాడి చేసి, ఆపై పెళ్లి చేసుకోవడానికి నిరాకరించిన నిందితుడికి 21ఏళ్ల జైలు శిక్ష, రూ.30వేల జరిమానా విధిస్తూ నల్లగొండ న్యాయస్థానం తీర్పునిచ్చింది. నల్లగొండ జిల్లా రెండో అదనపు జిల్లా జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు, అత్యాచారం, పోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి ఎన్.రోజారమణి గురువారం తీర్పు ప్రకటించారు. కేసు వివరాలిలా ఉన్నా యి. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలానికి చెందిన జడిగల హరీష్ ఓ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి స్నేహం చేసి లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం పెళ్లికి నిరాకరించడంతో ఆమె విషయాన్ని తల్లిదం డ్రులకు తెలియజేసింది. బాలిక తల్లిదండ్రులతో కలిసి 2018సంవత్సరం జూలై 23వ తేదీన కట్టంగూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిందితు డిపై ఐపీసీ సెక్షన్లు 420, 376(2) సెక్షన్ల కింద, పోక్సో చట్టం -2012 కింద 5 (ఐ), 6 సెక్షన్ల కింద కేసు నమోదుచేసి విచారణ నిర్వహించిన కట్టం గూరు పోలీసులు కోర్టులో నేరాన్ని నిరూపించి చార్జీ షీటు దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు సహా నిందితుడిపై మోపిన అభియోగాలు నిరూపితమవ డంతో పోక్సో చట్టం-2012 సెక్షన్ 6 కింద నిందితుడు జడిగల హరీష్‌కు 20ఏళ్ల కఠిన జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధించారు. బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసినందుకు ఐపీసీ సెక్షన్ -420 కింద మరో ఏడాది జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించారు. రెండు శిక్షలు కలిపి నిందితుడికి మొత్తం 21 సంవత్సరాల జైలు శిక్ష, రూ.30 వేల జరి మానా విధించారు. అదేవిధంగా బాధితురాలికి ఉపశమనం, పునరావాస నిమిత్తం రూ.5 లక్షల పరిహారాన్ని జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ ద్వారా నేరుగా అందించాలని జడ్జి తీర్పులో సూచించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్‌కుమార్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. నిందితుడికి శిక్షపడేలా సరైన ఆధారాలను సేకరించి కోర్టులో సమర్పించిన అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులు శాలిగౌరారం అప్పటి సీఐ క్యాస్ట్రో, కట్టంగూరు ఎస్‌ఐ రంజిత్, ప్రస్తుత సీఐ కొండల్‌రెడ్డి, ఎస్‌ఐ రవీం దర్, సీడీవో రువ్వ నాగరాజు, భరోసా లీగల్ సెల్ అధికారి కల్పన, లైజన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్‌ను ఎస్పీ అభినందించారు.

హత్యాయత్నం కేసులో నలుగురికి..

గరిడేపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో 2018లో జరిగిన దాడి కేసులో నలుగురు నిందితులకు నల్ల గొండ జిల్లా కోర్టు జైలు శిక్ష విధించింది. ఎస్‌ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం బాపూజీతండాకు చెందిన కాంతమ్మ గుగులోతు బాబుపై వ్యక్తిగత విభేదాల కారణంగా బాణోతు శివ, గుగులోతు శంకర్, బాలు, చెన్నాలు కలిసి మండలంలోని సీత్లాతండా బ్రిడ్జి వద్ద కాపుకాచి రోకలిబండ, క్రికెట్ కర్రలతో దాడి చేశారు. ఈ ఘట నలో బాబు తప్పించుకోగా కాంతమ్మ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితి లోకి వెళ్లింది. ఆ ఘటనపై అప్పటి ఎస్‌ఐ సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించి జడ్జి రాధాకృష్ణ నలుగురికి ఒక్కొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించలేని పక్షంలో ఒక నెల సాధారణ శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చినట్లు ఎస్‌ఐ తెలిపారు.

దొంగతనం కేసులో ఇద్దరికి 18 నెలలు..

కట్టంగూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): దొంగతనం కేసులో పార్థి గ్యాంగ్‌కు చెందిన ఇద్దరికి నల్లగొండ జిల్లా నకిరేకల్ జ్యుడిషియల్ కోర్టు శిక్షలు ఖరారు చేసింది. ఇద్దరికి 18 నెలల జైలు, రూ.2 వేలు జరిమానా విధించింది. కట్టంగూరు ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం కట్టం గూరు మండలం అయిటిపాముల గ్రామానికి చెందిన బెల్లి నర్సింహ 2024 జూన్ 15వ తేదీ రాత్రి ఇంటిపైన నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలకొట్టి లోనికి ప్రవేశించి బంగారు, వెండి వస్తువులను చోరీ చేశారు. దీంతో బాధితుడు నర్సింహ మరుసటి రోజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు ఎస్‌ఐ నన్నెపంగ శ్రీను కేసు నమోదుచేశారు.

చిట్యాల సీఐ నాగరాజు విచారణ చేపట్టి దొంగతనానికి పాల్పడిన పార్థి గ్యాంగ్‌కు చెందిన అప్పాసాండు రంగాపవార్, శుభమన్ అశోక్ పవార్‌లను పట్టుకొని రిమాండ్‌కు తరలించి, పూర్తి సమాచారంతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారని ఎస్‌ఐ తెలిపారు. నకిరేకల్ మున్సిఫ్ కోర్టులో వాదనల అనంతరం నేరస్థులు ఇద్దరికి 18 నెలలు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ, న్యాయమూర్తి షేక్ ఆరిఫ్ తీర్పుచెప్పినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎంపీడీవోకు కోర్టు ధిక్కార నోటీసులు

దామరచర్ల, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి):నల్లగొండ జిల్లా దామరచర్ల ఎంపీడీవో అలివేలు మంగకు గురువారం మిర్యాలగూడ కోర్టు ధిక్కారం నోటీసులు జారీ చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దిలావర్‌పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీనివా సచారి నాలుగేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శ్రీనివాసాచారికి సంబంధించిన కుటుంబసభ్యుల మధ్య వివాదాలు తలెత్తడంతో ఆయన రెండో భార్య కోర్టును ఆశ్రయించింది. శ్రీని వాసాచారి వేతనం వివరాలు తెలపాలని రెండో భార్య న్యాయవాది ఆర్టీఏ ద్వారా దరఖాస్తు అందిం చినా సంబంధిత అధికారులు వివరాలు అందించలేదు. దీంతో ఆమె కోర్టును ఆశ్రయించడంతో కోర్టు వివరాలు అందించాలని ఎంపీడీవోకు ఆగస్టు 13న నోటీసులు జారీ చేసింది. అయితే ఎంపీడీవో అలి వేలు మంగ కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా వివరాలు అందించకపోవడంతో కోర్టు ధిక్కారం కింద అరెస్ట్ వారెంట్ జారీచేసింది. దీంతో కోర్టు సిబ్బంది ఎంపీడీవో అలివేలు మంగకు నోటీసులు అందజేసి, మిర్యాలగూడ కోర్టులో హాజరుపరిచారు. ఐదవ అదనపుకోర్టు న్యాయమూర్తి వేణు పరిశీ లించి పూర్తివివరాలతో ఈ నెల 19న కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు.

వాటర్‌ట్యాంకర్‌లో పడి పంచాయతీ కార్మికుడు మృతి



ఏడుకొండలు(ఫైల్)

మఠంపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : వాటర్‌ట్యాంకర్‌ను శుభ్రపరి చేందుకు ఇనుప నిచ్చెన ద్వారా లోపలికి దిగే క్రమంలో ట్యాంకర్‌లో పడి పంచాయతీ కార్మికుడు మృతి చెందారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు గురువారం తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు బూర ఏడుకొండలు ఈ నెల 8న ట్రాక్టర్ వెనకాల ఉండే వాటర్‌ట్యాంకర్‌ను శుభ్రం చేసేందుకు ఎక్కాడు. ఇనుప నిచ్చెన ద్వారా ట్యాంకర్ లోపలికి దిగే ప్రయత్నంలో నిచ్చెన ఊడి ట్యాంకర్ లోపలపడటంతో పడిపోయాడు. ట్యాంకర్‌లో నీళ్లు లేకపోవడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. తోటిసిబ్బంది, కుటుంబ సభ్యులు ఆయన్ను ఖమ్మం, ఆ తరువాత హైదరాబా ద్‌కు మెరుగైన చికిత్స కోసం తరలించారు. మూడు రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఏడు కొండలు బుధవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు గురువారం తెలిపారు. ఏడుకొండ లుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏడుకొండలు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవా లని జీపీ కార్మికుల సంఘం, సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు కోరారు.


చికిత్సపొందుతూ గుర్తుతెలియని మహిళ..



మహిళ మృతదేహం

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా గుడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరి గింది. ఎస్‌ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 6వ తేదీన గుడిపల్లి మండలంలోని కోదాడ-జడ్చర్ల జాతీయరహదారిపై నీలంనగర్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. మృతురాలు వయస్సు సుమారు 35-40 మధ్య ఉంటుందన్నారు. మహిళ తలకు బలమైన గాయం కావ డంతో 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. మృతదేహాన్ని దేవరకొండ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలి పారు. ఎవరైనా గుర్తిస్తే మల్లేపల్లి సీఐ, గుడిపల్లి పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



బోల్తాపడిన కారు, దెబ్బతిన్న బైక్

నాగార్జునసాగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ ఫిల్టర్ హౌస్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి మాచర్ల వైపునకు వస్తున్న బొలెరో వాహనాన్ని, సాగర్ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కారు అతివేగంగా ఢీకొట్టింది. అదేసమ యంలో పెద్దవూర వైపు నుంచి సాగర్‌కు ద్విచక్రవాహనంపై వస్తున్న ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌ను(బొలెరో వాహనం వెనకాల వస్తున్నారు) ఢీకొట్టింది. దీంతో కారు, ద్విచక్రవాహనం రోడ్డు పక్కనే ఉన్న గుంతలోపడ్డాయి. కారులో ప్రయాణిస్తున్న రమేష్, ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న కానిస్టేబుల్ వెంకటయ్యకు గాయాలైనట్లు ఎస్‌ఐ తెలిపారు. బొలెరో డ్రైవర్ శ్రీనుకు స్వల్పగాయాలైనట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

మేళ్లచెర్వు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్ జిల్లా మక్తల్‌లో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే 35వ సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి బాల, బాలికల కబడ్డీ పోటీలకు ఎంపిక చేపట్టనున్నట్లు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నర్సింహా రావు తెలిపారు. గురువారం మేళ్లచెర్వులో ఆయన మాట్లాడారు. స్థానిక మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 13, 14 తేదీల్లో చేపడతామని, ఈ పోటీలో పాల్గొనే క్రీడా కారులు 16 ఏళ్లలోపు ఉండి 55 కిలోల లోపు బరువు ఉండాలని ఆయన తెలిపారు. 14వ తేదీ ఆదివారం టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు, పదో తరగతి మెమో వెంట తెచ్చుకోవాలని, క్రీడా ప్రాంగణంలో భోజన వసతి ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి, మేళ్ల చెర్వు మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు శెట్టి రామచందర్‌రావు, మండల కార్యదర్శి బస వయ్య, శంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తామన్నారు.



సూర్యాపేట జిల్లా అర్వపల్లిలో రాస్తారోకో చేస్తున్న రైతులు



సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో క్యూకట్టిన రైతులు



నల్లగొండ జిల్లా నిడమనూరులో వర్షంలో రాస్తారోకో చేస్తున్న రైతులు

అదును దాటుతోంది సారూ..

● యూరియా దొరకక రైతుల ఇబ్బందులు ● రోజుల తరబడి సొసైటీ చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన ● పీఏసీఎస్‌ల వద్ద గంటల తరబడి క్యూలైన్‌లో బారులు

అదును దాటాక యూరియా ఇచ్చి ఏం లాభమని రైతులు ప్రశ్నిస్తున్నారు. రోజుల తరబడి సొసైటీ చుట్టూ తిరుగుతున్నా ఒక్క బస్తా యూరియా దొరకడం గగనమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అరకొరగా యూరియా విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల కొద్దీ క్యూలైన్లలో ఉన్నా యూరియా దొరకడం లేదని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గురువారం పలు చోట్ల అన్నదాతలు రోడ్డెక్కారు.

పెన్‌పహాడ్ సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని నారాయణగూడెం పీఏసీఎస్‌లో అధికారులు 277 యూరియా బస్తాలు నిల్వ ఉంచారు. విషయం తెలుసుకున్న రైతన్నలు వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మూడు రోజుల క్రితమే పట్టాబుక్, ఆధార్ జీరాక్స్ ఇచ్చామని, మాకు యూరియా ఇవ్వాలని కొందరు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ గోపికృష్ణ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి సర్దిచెప్పారు. దీంతో ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేశారు.

యూరియా అందక..

కోదాడరూరల్: సహకార సంఘాల చుట్టూ తిరుగుతున్నా యూరియా కట్ట దొరకడం లేదని కాపుగల్లు రైతులు ఆరోపించారు. గురువారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామానికి సహకార సింగిల్ విండోకు 250 యూరియా బస్తాలు వచ్చాయని తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో సహకార సంఘం వద్దకు వచ్చి ఆందోళన చేశారు. వచ్చింది 250 బస్తాల యూరియా వస్తే వెయ్యి మందికి పైగా రైతులు వచ్చారు. ఉదయం నుంచి ఎండలో యూరియా కట్టల కోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు. తమ్మర సహకార సంఘం ముందు కూడా 250 యూరియా కట్టలు రావడంతో పెద్ద ఎత్తున రైతులు సంఘం కార్యాలయం ముందుకు వచ్చి ఆందోళన చేశారు. సెప్టెంబరు నెలలోని కాపుగల్లు సింగిల్ విండో ద్వారా 45టన్నుల యూరియాను అందించామని సింగిల్‌విండో చైర్మన్ నంబూరి సూర్యం తెలిపారు.



అర్వపల్లిలో రైతులు ఉంచిన చెప్పుల వరుస

యూరియా కోసం తిప్పలు

మఠంపల్లి: యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. మన గ్రోమోర్, పీఏసీఎస్‌కు గురువారం యూరియా బస్తాలు రావడంతో రైతులు బారులు తీరారు. ఉదయం ఆరు గంటలకే పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌లను క్యూలో ఉంచారు. గంటల తరబడి రైతులు నిలబడితే కట్ట యూరియా లభించిందని రైతులు వాపోతున్నారు. యూరియా కష్టాలు తొలగించాలని రైతులు కోరుతున్నారు.

మునగాల: సూర్యాపేట జిల్లా మునగాల మండలకేంద్రంలోని సహకార సంఘానికి యూరియా రావడంతో నారాయణగూడెం, మునగాల చుట్టు పక్కల గ్రామాల రైతులు అర్ధరాత్రి నుంచే క్యూలో నిలబడి పడిగాపులు కాశారు. అయినా యూరియా కట్టలు అందక పోవటంతో రైతులు నిరాశతో వెనుదిరిగి వెళ్లారు.

దండం పెడతా యూరియా ఇప్పించండి సారూ..

అర్వపల్లి: సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి పీఏసీఎస్ కార్యాలయం ఎదుట గురువారం తెల్లవారుజాము నుంచే వందలాది మంది మహిళ రైతులు యూరియా కోసం విచ్చేసి ఉదయం 11గంటల వరకు పడిగాపులు కాశారు. క్యూలైన్‌లో చెప్పులు పెట్టి, బారులు తీరారు. అప్పటికీ యూరియా రాకపోవడంతో సుమారు 300మంది రైతులు సూర్యాపేట-జనగాం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నాగారం సీఐ నాగేశ్వర్‌రావు, ఎస్‌ఐ ఐలయ్య, ఏఎస్‌ఐ రాంకోటి సిబ్బందితో వచ్చి వారికి నచ్చజెప్పారు. సారూ.. దండం పెడతాం ఒక్క యూరియా బస్తా ఇప్పించండి అంటూ మహిళా రైతులు మొర పెట్టుకున్నారు. రైతులందరికీ స్లిప్పులు ఇచ్చి రేపు యూరియా ఇస్తామని చెప్పడంతో శాంతించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఏవో గణేష్, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీను ఉన్నారు.

యూరియా కోసం వర్షంలోనూ రైతుల ధర్నా

నిడమనూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): రోజుల తరబడి సొసైటీ చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఒక్క బస్తా యూరియా దొరకడం లేదని ఆగ్రహించిన అన్నదాతలు మరోసారి రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేశారు. మూడు రోజులుగా యూరియా లోడు రాకపోవడంతో గురువారం వస్తుందని ఆశతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తెల్లవారుజామునే పెద్దసంఖ్యలో సొసైటీ వద్దకు వచ్చారు. యూరియా లోడు రావడం లేదని తెలియడంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపై బైఠాయించారు. వర్షం కురుస్తున్నప్పటికీ ధర్నా కొనసాగించారు. యూరియాను అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో ఉదయం పనులకు వెళ్లే ప్రజలు, కార్యాలయాలకు వెళ్లే సిబ్బంది ఇబ్బంది పడ్డారు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ ఉప్పు సురేష్ సిబ్బందితో వచ్చి రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. యూరియా కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఆగ్రహించారు. ఈ రోజు టోకెన్లు ఇచ్చి యూరియా రాగానే రైతులకు సక్రమంగా పంపిణీ చేయిస్తామని నచ్చజెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

యూరియా కోసం వచ్చిన రైతుకు గుండెపోటు

హుజూర్‌నగర్: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని పీఏసీఎస్ వద్ద వరుసలో నిలుచున్న రైతు కుడితొట్టి స్వామికి గుండెపోటుతో అపస్మారక స్థితిలోకి వెళ్లటంతో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ చేపల నరేష్ రైతుకు సీపీఆర్ చేశారు. అనంతరం పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా స్వామి కోలుకున్నారు. రైతును కాపాడిన కానిస్టేబుల్ నరేష్‌ను రైతులు అభినందించారు. ఉదయం నుంచి యూరియా కోసం పెద్దస ఒఖ్యలో రైతులు బారులు తీరగా ఎండవేడిమితో రైతులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. 277బస్తాల యూరియా రాగా 500 మంది రైతులు సహకార సంఘానికి రావడంతో సగం మంది రైతులకు యూరియా అందలేదు. నాలుగు రోజుల క్రితమే అదే సహకార సంఘం ఎదుట గోవిందాపురానికి చెందిన మహిళా రైతు యూరియా కోసం క్యూలో నిలబడి స్పృహ తప్పి పడిపోగా రైతులు కాపాడారు. యూరియా లారీ వచ్చిన ప్రతిసారీ వంద ల సంఖ్యలో రైతులు రావడం, యూరియా అందక సగం మంది రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.



గుండెపోటుకు గురైన రైతుకు సపర్యలు చేసిన కానిస్టేబుల్ చేపల నరేష్



అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న సీపీఎం రాష్ట్ర నాయకులు వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్

మట్టిపోరుకు బీజేపీ మతం రంగు

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం

మిర్యాలగూడ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : భూమి కోసం మట్టిమనుషులు చేసిన పోరాటానికి బీజేపీ మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తోందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వారోత్సవాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌లతో కలిసి పాల్గొన్నారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రావు విగ్రహాలకు, అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. సాయుధపోరాట యోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. అనంతరం వీరభద్రం మాట్లాడుతూ భూస్వాములు, పెత్తందారులు, నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కులమతాలకు అతీతంగా సబ్బండవర్గాల ప్రజలు పాల్గొన్నారన్నారు. సాయుధ దళాలకు నాయకత్వం వహించిన అనేకమంది ముస్లిం వీరులు ప్రాణాలు త్యాగం చేశారన్నారు. నాడు దున్నేవానికి భూమి, వెట్టిచాకిరీ విముక్తి కోసం అన్ని వయసుల వారు ఆడ, మగ తేడాలేకుండా నిలబడి పోరాడారన్నారు. తెలంగాణ సాయుధపోరాటాన్ని ముస్లిం, హిందువుల మధ్య పోరాటంగా బీజేపీ చిత్రీకించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు చేసే కుట్రలను తిప్పికొట్టేందుకు సీపీఎం గ్రామ, గ్రామన సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు తెలంగాణలో సాగిన సాయుధ పోరాటం ప్రపంచ భూర్జువా వర్గానికి పాఠం నేర్పిందన్నారు. దేశంలో భూసంస్కరణలకు మార్గం వేసిందన్నారు. ఈ నెల 17న నల్లగొండలో వారోత్సవాల ముగింపు సభను నిర్వహిస్తున్నామని, సభకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్ హాజరవుతున్నట్లు తెలిపారు. పెద్దసంఖ్యలో అభిమానులు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం, నల్లగొండ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డబ్బికార్ మల్లేష్, నాయకులు సయ్యద్ హసం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బండ శ్రీశైలం, రవినాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, మల్లు గౌతంరెడ్డి, చౌగాని సీతారాములు, వరలక్ష్మి, వినోద్‌నాయక్, జగదీష్‌చంద్ర పాల్గొన్నారు.

రైతుల సొంత ఖర్చుతో కాల్వ పూడికతీత





ఎక్స్‌కవేటర్‌తో చేపట్టిన పూడికతీత పనులు, కాల్వను పునరుద్ధరించాలని కోరుతున్న మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, రైతులు

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని జువ్విగూడెం గ్రామానికి చెందిన రైతులు గురువారం సొంత ఖర్చులతో కాల్వ పూడికతీత చేపట్టారు. రామన్నపేట మండలం జనంపల్లి నుంచి నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మాని వరకు ఎర్ర(వరద)కాల్వ ఉండేది. దీనిద్వారా వరద నీరు తొండ్లాయిలోని కుందారపు కుంటను నింపుతూ నెమ్మానిలోని బంధం చెరువుకు చేరేది. కొన్నేళ్లుగా కాల్వకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇటీవల భారీవర్షాలు కురిసినా కాల్వ నీళ్లు తొండ్లాయికి చేరలేదు. దీంతో గ్రామ మాజీ ఉపసర్పంచ్ బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆవులోని బావి వద్ద కాల్వ పూడిపోయి ఉన్న విషయాన్ని క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. మరికొన్ని చోట్ల పరిసర రైతులు కాల్వకు అడ్డుకట్ట వేసి దిగువకు నీళ్లు రాకుండాచేశారు. దీంతో జువ్విగూడెం రైతులు సొంత ఖర్చుతో ఎక్స్‌కవేటర్‌ను ఉపయోగించి కొంతమేర కాల్వ పూడికతీత పనులు చేయించారు. ఈ సందర్భంగా బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి ఎర్రకాలువ ద్వారా వరద నీరు వచ్చేదన్నారు. శివనేనిగూడెం నుంచి జనంపల్లి ద్వారా ధర్మారెడ్డిపల్లికాల్వకు అనుసంధానం చేసి కక్కిరేణి, తొండ్లాయి, నెమ్మాని గ్రామాలకు నీరందించేలా కాల్వను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే వేముల వీరేశంకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బైరెడ్డి పురుషోత్తంరెడ్డి, గంట వెంకట్‌రెడ్డి, నంద్యాల మధుసూదన్‌రెడ్డి, బైరెడ్డి శైలేందర్‌రెడ్డి, కటికం శ్రీనివాస్‌రెడ్డి, బింగి నాగరాజు, బైరెడ్డి కొండల్‌రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

నేడు అమరవీరుల స్మారక స్థూపం పైలాన్ ఆవిష్కరణ



శాలిగౌరారం, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామం స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రకు వేదికగా నిలిచింది. ఈ గ్రామం ఆనాడు చరిత్ర పుటల్లోకి ఎక్కింది. వల్లాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1948లో స్వాతంత్ర ఉద్యమ సమయంలో 10 మంది ఇక్కడ అమరులయ్యారు. భారత దేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్యం వచ్చింది. అయినా ఈ ప్రాంతంలో నిజాం సర్కార్ రజాకార్ల పాలన కొనసాగింది. స్వాతంత్ర్యం వచ్చినా, స్వేచ్ఛ లేక ప్రజలు బానిస బతుకులతో కొట్టుమిట్టాడుతున్నారు. రజాకార్ల చర్యలకు ఎంతో మంది బలి అవుతున్నారు. ఈ చర్యలను, బానిస బతుకులను, కళ్లారా చూసిన శాలిగౌరారం మండలం వల్లాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1948లో గ్రామానికి చెందిన 10 మంది విద్యార్థులు జాతీయ జెండా ఎగురవేశారు. వెంటనే నిజాం సైనికులు 10 మంది విద్యార్థులపై కాల్పులు జరపగా తుపాకీ తూటాలకు బలయ్యారు. వల్లాలలో అమరులైన పది మంది విద్యార్థులు వేరే అనుముల శ్రీహరి, గుండ్లపల్లి బుచ్చయ్య, గుండ్లపల్లి రామయ్య, గద్దపాటి లచ్చయ్య, గద్దపాటి వెంకయ్య, గుండ్లపల్లి మల్లయ్య, చిట్టిపోలు శ్రీరంగం, గుండ్లపల్లి షేక్ సింధు రామయ్య, గున్నాల రామయ్య, గుండ్లపల్లి ఇద్దయ్య ఉన్నారు. అమరుల చరిత్ర వృథా కావొద్దని వారి ధైర్య సాహసాలు, దేశభక్తి, ప్రాణ త్యాగం, భావి తరాల వారికి విజ్ఞప్తికి తెచ్చే విధంగా కాంగ్రెస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు నడుం బిగించారు. మూడు సంవత్సరాల క్రితం వల్లాల గ్రామంలో పదిమంది విద్యార్థులు అమరులైన పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. సొంత ఖర్చులతో విద్యార్థి అమర వీరుల స్మారక స్థూపాన్ని ఇక్కడే నిర్మిస్తానని హనుమంత రావు ప్రకటించారు. గత నెలలో స్థూప నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

హాజరు కానున్న మంత్రులు

వల్లాల గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు వీ. హనుమంతరావు నిర్మించిన అమరుల స్థూప పైలాన్ శుక్రవారం సాయంత్రం ఆవిష్కరణకు సిద్ధమైంది. హనుమంత రావుతో పాటు ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ కుమార్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామెల్, వేముల వీరేశం తదితరులు హాజరుకానున్నారు.

స్థూపం ఆవిష్కరణను విజయవంతం చేయాలి

శాలిగౌరారం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో నాటి నిజాం నిరంకుశతత్వానికి అసువులు బాసిన పదిమంది అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపం ఆవిష్కరణ, బహిరంగ సభను విజయవంతం చేయాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ. హనుమంతరావు, ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ కోరారు. గురువారం స్థూపావిష్కరణ సభ ప్రాంగణను ఏర్పాట్లను వారు పరిశీలించారు. వల్లాల గ్రామంలో 10 మంది విద్యార్థులు 1948లో జాతీయ జెండాను పాఠశాలలో ఎగరవేసినందుకు, రజాకార్ల చేతుల్లో బలైపోయారన్నారు. అమరవీరుల జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపావిష్కరణ, బహిరంగ సభ కార్యక్రమానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీలు, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నరసింహ, మాజీ సర్పంచులు ఇంతియాజ్, భూపతి వెంకన్న, దండ అశోక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మాధగోని రామలింగయ్య, నోముల జనార్ధన్, కట్టంగూరి సురేందర్ రెడ్డి, వేముల గోపీనాథ్, బొమ్మగాని రవి, తరాల శ్రీనివాస్, పడాల రమేష్, సుల్తాన్ యల్లయ్య, అంజి, సాయి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్ హనుమంతరావు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే మందుల సామేలు

సాయుధ పోరాట చరిత్రను..
పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం

చిట్యాలరూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, ఆ బాధ్యత ప్రభుత్వానిదేనని ఎమ్మెల్సీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో సాయిధ రైతాంగ పోరాట వారోత్సవాలను గురువారం జెండావిష్కరణచేసి ప్రారంభించారు. అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూస్వాములు, నైజాం పాలనకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి నుంచి విముక్తికోసం సాగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారన్నారు. రజాకార్ల పరిపాలనను అంతం చేయడానికి ఎంతో మంది ముందుకొచ్చి ఉద్యమం చేశారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సాయిధ రైతాంగ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని, అందులో భాగంగా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. పోరాట యోధులకు పింఛన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. అమరుల త్యాగాలను గుర్తించకుండా బీజేపీ మతం రంగు పులమాలని చూడటం శోచనీయమన్నారు. గుండ్రాంపల్లిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పర్యటించి అమరులకు నివాళులర్పించిన తీరు హాస్యాస్పదంగా ఉందని, సాయుధ పోరాటానికి సంబంధంలేకుండా మతపరమైన పోరాటంగా మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు.



బహిరంగ ప్రకటన

ICICI Bank — సమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో సెప్టెంబర్ 22, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఋణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అలిపేట	
220062000939	మెరుగు రాజు
220062001807	పిట్ల అక్షయ
శాఖ పేరు: ఆర్మూర్	
069562009731	గడ్డి రాములు
069562012769	గురడి రాజేశ్వర్
069562012782	గుండేటి చిన్నా రెడ్డి
శాఖ పేరు: బాచుపల్లి	
279957000103	చంద్రశేఖర్ సిరిగిడి
279962002384	సిదుమోలు సాయి విశ్వనాథ్
279957000254	పల్లా హేమంత్ రెడ్డి
శాఖ పేరు: భైంసా	
395562003594	చలిపల్లి రాజు
395562006257	జోగాని ప్రతిభ
శాఖ పేరు: బోధన్	
376962007148	బిక్కిన సత్తి బాబు
శాఖ పేరు: బోయిన్‌పల్లి	
761262002834	కిరణ్‌కుమార్ అగ్రొళ్ల
761262002029	మంద చిన జంగయ్య
శాఖ పేరు: చంద్రంపేట	
220162001358	సుదామల్ శ్రీకాంత్
శాఖ పేరు: చెల్లల్	
220262000715	దుబ్బరాజు దూలూరి
220257000013	ఇప్పల ప్రేమలత
శాఖ పేరు: గజ్వేల్	
774162000546	సయ్యద్ అఖిల్
774162001114	పెద్ద నర్సములు
శాఖ పేరు: ఘట్కేసర్	
179362007165	చిలుకూరి బావన
శాఖ పేరు: గోదావరిఖని	
068262009560	పోతుగంటి కుమార్
శాఖ పేరు: హుస్నాబాద్	
787557000197	బొమ్మ సంపత్
శాఖ పేరు: హైదరాబాద్- బహదూర్‌పురా	
736262000617	మొహమ్మద్ నసీర్ ఉద్దీన్
శాఖ పేరు: హైదరాబాదు- డెయిరీ ఫామ్ రోడ్	
483457000016	టి రాజశేఖరం
483457000026	టి రాజశేఖరం
శాఖ పేరు: హైదరాబాద్- కెపిహెచ్‌బి కాలనీ	
434762000869	అంజలి కుమారి సిన్హా
శాఖ పేరు: హైదరాబాద్- మోతీ నగర్	
236662002901	అబ్దుల్ హఫీజ్
శాఖ పేరు: హైదరాబాద్- నానక్‌రామ్‌గూడ	
721262000457	పార్వతి జోగి
శాఖ పేరు: హైదరాబాద్-రాయదుర్గం	
444457000033	కొమ్మా శివలలిత
శాఖ పేరు: హైదరాబాద్- అబిడ్స్	
041062006374	రితేష్ వర్మ
041062006388	అనురాగ్ అగర్వాల్
శాఖ పేరు: హైదరాబాద్- అల్వాల్	
111757000043	సందీప్ రెడ్డి వంగ
శాఖ పేరు: హైదరాబాద్- ఫిలింనగర్	
111962002981	ఎస్.వి.ఆర్ ఎర్త్ మూవర్స్
111905002274	బి బాలనాగులు
శాఖ పేరు: హైదరాబాద్- హస్తినాపూర్	
386662002211	బండారు శ్రీకాంత్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- హయత్ నగర్	
238462001788	చదలవాడ హిమబిందు శ్రీ స్నేహ

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037336	ఎంచిపి సుధాకర్
631257002878	కొండ అశోక్ కుమార్
631262036934	గుండ్లపల్లి అభిలాష్
శాఖ పేరు: హైదరాబాద్ - మాధాపూర్	
004062030239	ఉత్సవ్ ఉమాంగ్
004057000989	కూటూరు కోటిల్కా రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - మలక్‌పేట్	
059662003005	మేమ పర్వీన్
059662003003	ఓమ్‌ప్రకాష్ జైసివాల్
శాఖ పేరు: హైదరాబాద్ - నల్లకుంట	
037062008375	జువేరియా ఖాన్
శాఖ పేరు: హైదరాబాద్ - పద్మారావ్‌నగర్	
112362001984	మల్లికార్జున్ చింతల
శాఖ పేరు: హైదరాబాద్ - పంజాగుట్ట	
020262009240	ఎస్ నిఖిల్ గౌడ్
020262009244	ఎస్ నిఖిల్ గౌడ్
శాఖ పేరు: హైదరాబాద్ - సంజీవరెడ్డి నగర్	
007562021380	మంగిన శ్రీలక్ష్మి దుర్గసాయి లత
శాఖ పేరు: హైదరాబాద్ - శేరిలింగంపల్లి	
131762003354	ఎస్ నరేష్
శాఖ పేరు: హైదరాబాద్ - తెలంగాణ ఫుడ్స్	
772162000180	అవిడి చంద్రమౌళి
శాఖ పేరు: హైదరాబాద్ - టోలిచౌక్	
112462002075	మొహమ్మద్ వసీయుద్దీన్
112462001510	గుంటుపల్లి మహేష్
శాఖ పేరు: జగిత్యాల	
280862007075	మెడపట్ల లలిత
280862009039	కిల్లేటి వైష్ణవి
శాఖ పేరు: జనగాం	
070357000107	ముస్సిరహమద్ మొహమ్మద్
శాఖ పేరు: కరీంనగర్	
043862007776	మధు సుంకె
శాఖ పేరు: కరీంనగర్ - కొతిరాంపూర్	
240062001531	చీకట్ల శ్యామ్‌సుందర్
శాఖ పేరు: కరీంనగర్ - మంకమ్మతోట	
130762003449	అబ్దుల్ జలీల్ అహ్మద్
శాఖ పేరు: కీరంనగర్ - రేకుర్తి	
596857000034	బేతి సుధాకర్ రెడ్డి
శాఖ పేరు: ఖార్కానా	
630862161221	పి కుమార్
శాఖ పేరు: కోకనవానిపల్లి	
222262001158	రాచాల కళ్యాణ్‌రెడ్డి
శాఖ పేరు: లాడునూర్	
286457000008	బోగి గణేష్
శాఖ పేరు: మాదాపూర్	
220762000746	ఐదిగొట్టు శంకర్
220762001071	ఐదిగొట్టు శంకర్
శాఖ పేరు: మహబూబాబాద్	
750162004029	తల్లాడ కృష్ణ మోహన్
శాఖ పేరు: మహబూబ్‌నగర్	
068962031931	చన్నారం చంద్రశేఖర్
068962032831	ఎండి సాదిక్ బేగ్
శాఖ పేరు: మణికొండ - తెలంగాణ	
322262002911	ముప్పిరిశెట్టి శివ శంకర్

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: మంథని	
771962000170	మేకల నాగార్జున
శాఖ పేరు: మెదక్	
069057000305	నాయికోటి శ్రీనివాస్
069062023505	మాసాని నవీన్
069062025111	సిహెచ్ కిష్టయ్య
069062025152	గుడ్డం మల్లేశం
శాఖ పేరు: మేడ్చల్	
279862002139	సురేష్ కుమార్
శాఖ పేరు: మిర్యాలగూడ	
280662008630	బొల్లెదు సతీష్
శాఖ పేరు: మోకిలా	
236762001225	హనుమంత రావు బొర్రా
శాఖ పేరు: ముధోల్- ఆంధ్రప్రదేశ్	
204562005594	పిండే చంపత్ రావు
శాఖ పేరు: నందిగ్రామ్	
223262002603	పోచయ్య కుమ్మరి
223262002851	గొల్ల నాగులు
శాఖ పేరు: నరసంపేట	
092162032249	అనిల్ కందికొండ
092162037820	చెన్నయ్య గట్టి
శాఖ పేరు: నార్సాపూర్	
223357000108	మద్దుల శ్రీనివాస్ రెడ్డి
223362001315	చింతల నవీన్
శాఖ పేరు: నిర్మల్	
153362014463	మహ్మద్ హలీమ్ అహ్మద్
శాఖ పేరు: పెద్దపల్లి	
068362007887	బి రాజేందర్
శాఖ పేరు: రామచంద్రాపురం- మెదక్	
279562001846	మన్నె భూమేశ్వర్
శాఖ పేరు: సాలక్‌పూర్	
286562001493	చొప్పరి సత్యనారాయణ
286562001876	నందన బోయిన పద్మ
286562002099	నలగొప్పుల స్రవంతి
శాఖ పేరు: షాద్‌నగర్	
379962005022	దసారి రాధిక
శాఖ పేరు: సిద్దిపేట	
069162021895	కొలుపుల కనకవ్వ
శాఖ పేరు: సింగపూర్	
221157000035	పెండ్యాల అఖిల్ రెడ్డి
221162001721	వడ్డెల రవీందర్
శాఖ పేరు: తాండూరు	
379862008639	పి అరుణ్ కుమార్
శాఖ పేరు: వికారాబాద్	
395862001093	మాణిక్యం ఒంటెల
395862003881	ముదావత్ లక్ష్మి
శాఖ పేరు: వనపర్తి	
131162019140	రత్లావత్ గోపాల్
131162024447	గుజ్జుల కృష్ణయ్య
శాఖ పేరు: వరంగల్- కాజీపేట రోడ్డు	
230362003892	మహ్మద్ యాకూబ్ అలీ
శాఖ పేరు: జహీరాబాద్	
083662016564	యర్రోల ఆనంద్
శాఖ పేరు: కైకలూరు- ఆంధ్రప్రదేశ్	
377457000020	పోటూరు హేమంత్
శాఖ పేరు: కర్నూలు- తిలక్ నగర్	
465362000253	ఎం మహేష్
శాఖ పేరు: మోత్కూర్	
103662003466	సంధ్య చిదర్
శాఖ పేరు: రాయచూర్- శక్తి నగర్	
143062001748	రమేష్ ఆర్

తేది: 12.09.2025

ప్రదేశము: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, వరంగల్, హనుమకొండ, జనగాం, మెదక్, సంగారెడ్డి, పెద్దపల్లి, భద్రాద్రి (కొత్తగూడెం), కరీంనగర్, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, మహబూబాబాద్, నిర్మల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయాలి

మర్రిగూడ, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలని పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్ అన్నారు. మండలంలోని వట్టిపల్లి డీలర్ దుకాణాన్ని గురువారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. రేషన్ బియ్యం పాడై పోతే, ఆ బియ్యంను గిడ్డంగికి పంపి, వాటికి బదులుగా మంచి బియ్యాన్ని తీసుకొని పంపిణీ చేయాలని సూచించారు. బియ్యానికి బదులు డబ్బులు ఇస్తే సదరు డీలర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

భూముల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా విజయ్‌కుమార్



నల్లగొండరూరల్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన కాశిమల్ల విజయ్‌కుమార్ నియమితులయ్యారు. విజయ్‌కుమార్‌ను నియమిస్తూ సమితి చైర్మన్ విజయ్, రాష్ట్ర అధ్యక్షుడు గోడుకొండ్ల ప్రవీణ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు విజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అస్తవ్యస్తంగా పనులు

- అసంపూర్తి రోడ్డు నిర్మాణంతో ఇబ్బందులు
- నిలువ నీడలేక ప్రయాణికుల పాట్లు
- పట్టించుకోని అధికారులు



తిప్పర్తి సెంటర్ నుంచి మిర్యాలగూడెం దారిలో అసంపూర్తి పనులతో దర్శనమిస్తున్న రహదారి

తిప్పర్తి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అధునాతన హంగులతో పూర్తి చేయాల్సిన రోడ్ల నిర్మాణాలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. అసంపూర్తి పనులతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి మొదలుకొని మిర్యాలగూడెం రోడ్డు నుంచి నకిరేకల్ వైపు, అదే విధంగా నల్లగొండ రోడ్డులో సుమారు కిలోమీటర్ పరిధిలో రూ. 9కోట్ల వ్యయంతో చేస్తున్న పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. నూతనంగా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయగా ప్రధాన కూడలిలో రోడ్డు పనులు కూడా పూర్తి చేశారు. కానీ బైపాస్ రోడ్డును అనుసంధానం చేసే రోడ్డును మాత్రం అలాగే వదిలేశారు. దీంతో గతంలో వర్షం కురిసినప్పుడు వరద డ్రైనేజీల ద్వారా రోడ్డు అవతలి వైపునకు వెళ్లేది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నీరు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయకుండా రోడ్డు నిర్మాణం చేపట్టారు. వర్షం కురిసినప్పుడల్లా వర్షపునీరు అంతా పక్కనే ఉన్న పంట పొలాలతో పాటు ఆ పక్కనే ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి చేరుతుంది. మండల కేంద్రం నుంచి మిర్యాలగూడెం వెళ్లే దారిలో బ్యాంకుల వద్ద రోడ్డుకు ఇరువైపులా మట్టిని తవ్వారు. వాటని పూడ్చకుండా వదిలేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రయాణికులు రోడ్డు పక్కన ఆగడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రంలో రద్దీగా ఉండే బ్యాంకుల ఎదుట పెద్ద వాహనం వస్తే రోడ్డు దిగితే గాని వెళ్లలేని పరిస్థితి. రోడ్డు పక్కన గుంతులు పూడ్చకపోవడంతో పక్క నుంచి వెళ్లే ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయిస్తాం

తిప్పర్తి మండల కేంద్రం నుంచి మిర్యాలగూడెం వెళ్లేదారిలో నీరు ఆగుతున్న విషయం వాస్తవమే. త్వరగా పనులు పూర్తి చేయిస్తాం.

- సయ్యద్ గౌస్, ఆర్‌అండ్‌బీ ఏఈ, తిప్పర్తి

గుంతలతో ప్రమాదాలు



మిర్యాలగూడెం రోడ్డులోని బ్యాంకు ఎదురుగా నూతనంగా నిర్మించే రోడ్డు పక్కన గుంతలు ప్రమాదకరంగా మారాయి. ద్విచక్రవాహనదారులు రోడ్డు దిగే క్రమంలో కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

- చిట్టిమల్లె శ్రీకాంత్, తిప్పర్తి

బస్టాండ్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారో?



తిప్పర్తి మండలకేంద్రంలో ఉన్న ప్రయాణికుల ప్రాంగణం అభివృద్ధి పనుల పేరుతో మూడేళ్ల క్రితం కూల్చివేశారు. ఆ స్థానంలో ఇప్పటి వరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. దీంతో బస్సు కోసం వేచి ఉండే ప్రయాణికులు ఎండకు ఎండటం, వానకు తడవక తప్పడం లేదు. మండల కేంద్రంలో ఎలాంటి మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేదు. వివిధ పనుల నిమిత్తం మండలకేంద్రానికి వచ్చే ప్రజలతో పాటు ప్రతీ శుక్రవారం జరిగే సంతకు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఎన్నోసార్లు స్థానిక, జిల్లా ప్రజాప్రతినిధులకు విన్నవించినా ప్రయోజనం లేకుండాపోయింది. సమస్యను పరిష్కరిస్తామని అన్ని పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్కపని జరగలేదు.

అవినీతిపై విచారణ జరిపించాలి

- బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున



గ్రంథాలయం వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న నాగార్జున

నల్లగొండటౌన్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): గ్రూప్ 1 పరీక్షలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం వద్ద గురువారం నిరుద్యోగులతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థులను దగా చేస్తూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం, టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష పూర్తిగా అంగట్లో సరుకులా మారిందన్నారు. పరీక్షల్లో అవినీతి జరిగిందని, తిరిగి మూల్యాంకనం చేపట్టాలని, పరీక్ష రద్దుచేసి పునఃపరీక్ష నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. గ్రూప్ 1 పరీక్షలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో పూర్తి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాంల పార్టీ అని, గతంలో అనేక కుంభకోణాలే ఉదాహరణగా అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకు లు విజయ్, నోముల క్రాంతి యాదవ్, కిరణ్ కుమార్, వెంకట్, కృష్ణ, శ్రీకాంత్, రమే ష్, యుగంధర్, నగేష్, లింగస్వామి, శ్రీశైలం, వర్షిత, రేణుక, అంజలి, శ్రీదేవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ కిట్లతో విద్యార్థులు

కనగల్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): కనగల్ హైస్కూల్‌లో 20 మంది పేద విద్యార్థులకు యూత్‌ఫర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్, స్కూల్ బ్యాగు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం స్వజనకుమారి మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరూరి జానయ్య, శ్రీరాములు, కరుణాకర్, మాధవీలత, కవిత, అరుణ, ఆశ్ర ఫౌండేషన్ సభ్యులు సైదులు, తిరుపతి, నాగేందర్ పాల్గొన్నారు.

కురిసింది వాన

- డివిజన్ పరిధిలో వర్షం ● చల్లబడిన వాతావరణం

చిట్యాలరూరల్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఎండవేడిమి, ఉక్కబోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వర్షం పడటంతో ఊపిరిపీల్చుకున్నారు. చిట్యాల మండలంలో గురువారం ఉదయం ఎండ ఉండగా మధ్యాహ్నం వాతావరణంలో మార్పులు రావడంతో పాటు ఆకాశంలో మబ్బులు కమ్ముకుని ఒక్కసారిగా వర్షం పడింది. వట్టిమర్తిలో సుమారు 2గంటల పాటు వాన దంచికొట్టింది. వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. సాయంకాలం వరకు చినుకులు పడుతూనే ఉన్నాయి. వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఉపశమనం పొందారు. వర్షం కారణంగా జాతీయ రహదారిపై వాహనదారులు వేగాన్ని తగ్గించారు. వర్షం భారీగా వస్తుండటంతో పలువురు వాహనదారులు రోడ్డు పక్కన, పలు హోటళ్ల వద్ద వాహనాలను నిలుపుకుని వర్షం తగ్గుముఖం పట్టిన తర్వాత తిరుగు పయనమయ్యారు. ఎండవేడిమి ఉక్కబోత నుంచి ప్రజలు కూడా ఉపశమనం పొందారు.



నార్కట్‌పల్లి-మాంద్ర దారిలో కల్వర్టుపై నుంచి పారుతున్న జాలు కాల్వ నీరు



చిట్యాల మండలం వట్టిమర్తిలో కురుస్తున్న వర్షం

మర్రిగూడలో భారీ వర్షం

మర్రిగూడ: మండలంలో భారీ వర్షం కురిసింది. ఇటీవల విపరీతమైన ఎండలకు వాడుపడుతున్న పత్తి పంటకు ఈ వర్షం జీవం పోసినట్లు అయింది. వర్షం కురియడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం అకస్మాత్తుగా భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు కురిసిన వర్షానికి నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 6.04 సెం.మీ. వర్షం నమోదైంది. మండల కేంద్రంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద వరద నీటి పరిస్థితి ఎప్పటి మాదిరిగానే ఉంది. పెద్దచెరువు ఆయకట్టు ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో నార్కట్‌పల్లి-మాంద్ర రోడ్డులోని పట్టణ శివారులో గల జాలు కాల్వ కల్వర్టుపై వరద నీరు పారింది. పలు కాలనీల్లో వాననీరు నిలిచింది. వాన ఆగిపోయిన వెంటనే పంచాయతీ కార్యదర్శి సుభాన్ తమ పారిశుధ్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. డ్రైనేజీల్లో అడ్డంకుల వరద నీరు వీధుల వెంట ప్రవహించాయి. దీంతో అడ్డంకులను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు.

లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలి

- ఎంపీడీవో బి. శ్రీనివాసరావు



ఇనుపాములలో ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

కేతేపల్లి, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులంతా ఇంటి నిర్మాణ పనులను చేపట్టాలని ఎంపీడీవో బి. శ్రీనివాసరావు కోరారు. మండలంలోని ఇనుపాముల గ్రామంలో గురువారం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలానికి 469 ఇళ్లు మంజూరుకాగా ఇప్పటి వరకు 347 ఇళ్లకు మార్కింగ్ ఇచ్చామన్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న ఇంటి యజమానులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందన్నారు. బేస్‌మెంట్ వరకు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన వారికి ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు తెలిపారు. ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు బిల్లుల కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శితో సంబంధం లేకుండా తమ మొబైల్‌లో యాప్ ద్వారా ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తే బిల్లులు మంజూరవుతాయని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సైదులు ఉన్నారు.

వైభవంగా ఎల్లమ్మతల్లికి పూజలు



అమ్మవారి పూజల్లో పాల్గొన్న చంద్రయ్య

కనగల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి అర్చకులు వైభవంగా పూజలు నిర్వహించారు. గురువారం ఎల్లమ్మ తల్లిని ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు దామాదర్, శ్రీను, అవ్యయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హుండీ లెక్కింపు

మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆ లయ హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని కోరారు.

సేవా పక్వాడా స్ఫూర్తిగా నిలవాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

రామగిరి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సేవా పక్వాడా కార్యక్రమం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిగా నిలవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నా రు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా కార్యశాలలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు సేవా పక్వాడా కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా డ్రగ్స్ నిర్మూలనతో పాటు, రక్తదాన ప్రాముఖ్యత, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబరు 17వ తేదీన రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలతో దేశంలో ప్రతీ ఒక్కరూ బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సేవా పక్వాడ మండల వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వనం నరేందర్, మహిళా నరసింహ, పకీరు మోహన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, అనిత, వెంకటేశ్వర్లు, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

తీగలాగితే డొంక కదిలింది

(5వ పేజీ తరువాయి)

అక్రమాలకు పాల్పడటం బయటకు వచ్చింది. పశుసంవర్ధక శాఖలోకి వివిధ శాఖల అధికారులు డిప్యుటేషన్‌పై వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్, ప్రకాశం జిల్లాతోపాటు కర్నాటక రాష్ట్రంలోని బీదర్‌లో కూడా దళారుల నుంచి పెద్ద ఎత్తున యూనిట్లను కొనుగోలు చేసినట్లు అప్పట్లోనే విమర్శలొచ్చాయి. డాక్యుమెంట్లు సరిగాలేని ప్రస్తుత పరిస్థితుల్లో బిల్లులు చెల్లిస్తే సంబంధిత శాఖ అధికారులకు ఇబ్బందులతో పాటు ఏసీబీకి సైతం దృష్టి సారించే అవకాశాలు ఉండటంతో దళారులకు చెక్ పెట్టినట్లయింది.

యూనిట్లపై గోప్యత

కాగ్ నివేదికలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్కో దళారినుంచి 150 నుంచి 200 యూనిట్ల గొర్రెలను కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కేవలం 20 మంది దళారులు 1,130 యూనిట్లు అంటే 23,730 గొర్రెలను కొనుగోలు చేసి అధికారులు అడ్డంగా దొరికిపోయారు. దీనితోనే ఏసీబీ, ఈడీ అధికారులు ఉమ్మడి నల్లగొండ జిల్లాపై దృష్టిసారించి విచారణ చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రస్థాయి నుంచి అప్పట్లో ఉన్నతాధికారి ఒకరు జిల్లాస్థాయి అధికారులకు ఫోన్ చేసి ఫలానా సంస్థ.. ఫలానా వ్యక్తుల నుంచి గొర్రెలను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడంతో ఈ అక్రమాల తతంగం సాగింది. గత కొన్నేళ్ల క్రితం రూ.18కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని, బిల్లులు పెట్టిన అధికారులు ప్రస్తుతం మాత్రం బిల్లుల విషయంతోపాటు గొర్రెల యూనిట్లను కూడా గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుంది. ఇప్పటికే రూ.6కోట్ల బిల్లులు చెల్లించిన అధికార యంత్రాంగం ఇక 50 యూనిట్లకు మాత్రమే చెల్లించాల్సి ఉందని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. మొత్తంగా ఎన్ని యూనిట్ల బిల్లు, ఎంత చెల్లించాలనే దానిపై స్పష్టత ఇవ్వకుండా అధికారులు దాటవేసే ధోరణి అవలంభించడం గమనార్హం. అధికార యంత్రాంగమే డాక్యుమెంట్లు సక్రమంగా లేవని బిల్లులు నిలిపివేశామని పేర్కొన్నప్పుడు దాగుడు మూతలు ఆడటం ఎంత వరకు సమంజసమనే ప్రశ్న తలెత్తుతోంది.

ఉద్యమాలకు ఆకర్షితులై సీపీఎంలో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య

చిట్యాలరూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలపై సీపీఎం, ప్రజాసంఘాలు చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులపై పలువురు సీపీఎంలో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. మండలంలోని చిన్నకాపర్తిలో నిర్వహించిన సమావేశంలో గ్రామానికి చెందిన రూపని రాములు, రూపని వెంకటయ్యలతో పాటు పలు కుటుంబాలు సీపీఎంలో చేరాయి. వారికి నగేష్, శంకరయ్యలు కుండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర పార్టీల కన్నా కమ్యూనిస్టు పార్టీ తక్కువగా ఉన్నా ప్రజాసమస్యలపై పోరాటం చేసే తెగువ మాత్రం ఎక్కువేనని సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కూడా కమ్యూనిస్టు పార్టీపై ప్రజల్లో నమ్మకమనేది చిరస్థాయిగా నిలిచిందని గ్రామాల్లో సమస్యలపై చేపట్టే ఆందోళనలు, పోరాటాలకు మద్దతును తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో కోనేటి రాములు, వీరమళ్ళ వెంకన్న, రూపని ఇద్దయ్య, శిర్సు హన్మయ్య, రుద్రారపు పార్వతమ్మ, మామిడి హనుమంతు, గణేష్, దేశపాక సైదులు, బొడ్డు నర్సింహ, కోనేటి శివకుమార్, కొత్త స్వామి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్న

మర్రిగూడ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): త్రిపుల్ ఆర్ఆర్ రోడ్డులో వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారంతో పాటు ప్రతీ ఇంటికీ ఒక ఉద్యోగం కల్పించాలని టీడీపీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్న డిమాండ్ చేశారు. రీజినల్ రింగ్ రోడ్డును నిర్మిస్తే భూములు కోల్పోయిన రైతులకు భూమికి భూమి ఇవ్వాలని, ఓపెన్ వాల్యువేషన్‌పై నాలుగు రేట్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు తెలియకుండా రూపొందించిన అసైన్మెంట్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు వల్ల మండలంలోని దామర భీమనపల్లి, సరంపేట, వట్టిపల్లి, బట్లపల్లి, మర్రిగూడ రైతులు భూములు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆమోదం లేకుండా ఎలా అలైన్మెంట్ రూపొందిస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం రీజనల్ రింగ్ రోడ్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పుష్పాల యాదయ్య, మల్లేష్, గుణగంటి శ్రీరాములు, అంజయ్య, సత్యనారాయణ రెడ్డి, సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


- డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ అమిత్‌రెడ్డి

చిట్యాలరూరల్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్లకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అమిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో కోట్లాది రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. గృహజ్యోతి పథకంతో రేషన్‌కార్డు కలిగిన వారి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా, రుణమాఫీ చేసిందని అన్నారు. పేదలు కడుపునిండా తి నేందుకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిఆపరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న ప్రజాపరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని పథకాల లబ్ధి పొందుతున్న ప్రజలు ప్రభుత్వాన్ని దీవిస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో అంతటి నాగరాజు, అంతటి నరేష్, వెలిమినేటి లింగారెడ్డి, మర్రి రాములు, మర్రి శంకరయ్య, జనపాల స్వామి, కురుపటి ఊషయ్య, వడ్డెపల్లి నర్సింహ, బొడ్డు యాద య్య, బొడ్డు రాము ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పోలగోని స్వామి, పల్లపు బుద్ధుడు, ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, బోయ స్వామి, రూపని చంద్రయ్య, బోయ రాములు, లక్ష్మయ్య, సత్తయ్య, రాము, శంకర్ పాల్గొన్నారు.



కండువా కప్పి నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 29.0
కనిష్ఠం 22.4
***
ANDHRAJYOTHY



నల్లగొండ
5
శుక్రవారం 12 సెప్టెంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.80 (311.4474)	80,714	55,047
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.30 (4.02)	693.39	633.70
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.423 (43.3532)	45,230	45,985

చికెన్ ధరలు	లైవ్ : రూ.144	డ్రెస్ : రూ.220	స్కిన్‌లెస్ : రూ.240

వేతన జీవుల వెతలు



కమిషనరేట్ కార్యాలయంలో నిరీక్షిస్తున్న 104 ఉద్యోగులు

ప్రభుత్వం అందరికీ ఇచ్చినట్టుగా తమకు నెలనెలా వేతనం ఇస్తున్నప్పటికీ అందరు తీసికెళ్లినట్టుగా తాము తమ వేతనాన్ని కుటుంబ అవసరాలకు ఇంటికి తీసుకెళ్లే పరిస్థితి లేదని వార్డెన్లు చెబుతున్నారు. హాస్టల్ విద్యార్థుల మెస్‌కోసం ఖర్చు పెట్టాల్సి రావడమే అందుకు కారణమంటున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో 104 ఉద్యోగులకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలను సైతం కేటాయించకపోగా, పాత వాహనాలు తుప్పు పట్టడంతో రోడ్డు ఎక్కడలేక మొరాయిస్తున్నాయి.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ, మోత్కూరు)

- హాస్టల్ వార్డెన్లకు ఐదు నెలలు గా అందని మెస్ బిల్లులు
- ఎస్టీ హాస్టళ్లకు 13 నెలలుగా అందని బిల్లులు
- ఉద్దెర పుట్టడం లేదంటున్న వార్డెన్లు
- అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన
- 104 ఉద్యోగులకు ఐదు నెలలుగా వేతనాలు కరువు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హాస్టల్ వార్డెన్ల పరిస్థితి కక్కలేక మింగలేక అన్న సామెతలా మారింది. ప్రభుత్వం నెలల తరబడి బిల్లులు చెల్లించకపోయినా పైకి చెప్పుకోలేక, బాధను భరించలేక నానా అవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచామని చెబుతున్నా, నెల నెలా చెల్లించకపోతే ఎలా అని హాస్టల్ వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బియ్యం మాత్రమే ప్రభుత్వం అందిస్తుంది..

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల విద్యార్థులకు భోజనం అందించడానికి ప్రభు త్వం బియ్యం మాత్రమే పౌరసరఫరాలశాఖ ద్వారా సరఫరా చేస్తుంది. మిగతా కిరాణ, కూరగాయలు, పాలు, పెరుగు తదితర సరుకులన్నీ వార్డన్లే కొని తెచ్చి పెట్టాలి. హాస్టల్ నిర్వహణ అంటే ఫినాయిల్, యాసిడ్‌లు, చీపుర్లు లాంటివి కొనడానికి, స్కావెంజర్‌ను ఏర్పాటు చేసి మరుగుదొడ్లు శుభ్రం చేయించడంలాంటి వాటికి వార్డెన్లే ముందుగా ఖర్చు పెట్టి ప్రభుత్వ నిర్వహణ ఖర్చులు ఇచ్చినప్పుడు తీసుకోవాల్సి ఉంటుంది.

విద్యార్థుల మెస్ చార్జీలు ఇలా..

3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.1,330లు, 8,9,10 తరగతుల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.1540, కళాశాల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.2100 చొప్పున ప్రభుత్వం మెస్ చార్జీలు చెల్లిస్తుంది. మూడో తరగతి నుంచి ఏడు తరగతుల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రూ.150, హైస్కూల్ (8, 9, 10 తరగతుల) విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి 200 చొప్పున కాస్మోటిక్ చార్జీలు ఇస్తారు.

ఉమ్మడి జిల్లాలో 260 హాస్టళ్లు ...

జిల్లాలో ఎస్సీ ప్రీమెట్రిక్ (హైస్కూల్ స్థాయి) హాస్టళ్లు 18, పోస్ట్‌మెట్రిక్ (కళాశాల) హాస్టళ్లు 2, బీసీ ప్రీమెట్రిక్ 9, పోస్ట్ మెట్రిక్7, ఎస్టీ ప్రీమెట్రిక్ 6, పోస్ట్ మెట్రిక్ 2, మొత్తం 44 హాస్టళ్లు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో ఎస్సీ ప్రీమెట్రిక్ 45, పోస్టు మెట్రిక్ 15, బీసీ ప్రీమెట్రిక్ 25, పోస్ట్ మెట్రిక్ 21, ఎస్టీ ప్రీమెట్రిక్ 18, పోస్ట్ మెట్రిక్ 11, మొత్తం 135 హాస్టళ్లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఎస్సీ ప్రీమెట్రిక్ 30, పోస్ట్ మెట్రిక్ 6, బీసీ ప్రీమెట్రిక్ 15, పోస్ట్ మెట్రిక్ 9, ఎస్టీ ప్రీమెట్రిక్ 13, పోస్ట్ మెట్రిక్ 8, మొత్తం 81 హాస్టళ్లు ఉన్నాయి.

నెలలతరబడి బిల్లులు అందక..

ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రతీ నెల ముందుగానే హాస్టళ్లకు బియ్యం సరఫరా చేస్తుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాత్రి డిన్నర్ వంటలకు కావాల్సిన సరుకులన్నీ వార్డెన్లే కొని తెచ్చిపెట్టాలి. తర్వాత ప్రభుత్వం నుంచి బిల్లు తీసుకోవాలి. ఎస్సీ, బీసీ హాస్టళ్లకు ఐదు నెలల (మార్చి, ఏప్రిల్, జూన్, జూలై, ఆగస్టు) బిల్లులు అందలేదని పలువురు వార్డెన్లు చెప్పారు. ఎస్టీ హాస్టళ్ల వార్డెన్లకు 14 నెలల (2024 జూన్ నుంచి ఇప్పటి వరకు) బిల్లు రావాల్సి ఉందని చెబుతున్నారు....

- మిగతా 6వ పేజీలో...

తీగ లాగితే డొంక కదిలింది



గొర్రెల కొనుగోళ్లలో అక్రమాలు తీగలాగితే డొంక కదిలిన తీరులో ఒక్కోటి బయటకు వస్తున్నాయి. దళారులే రైతుల పేరిట యూనిట్లను కొనుగోలు చేయడం, దీనికితోడు అక్రమాలకు పాల్పడటం బయటకొచ్చింది. వీటికితోడు కొనుగోళ్ల డాక్యుమెంట్లు సరిగా లేకపోవడంతో రూ.8.75 కోట్ల బిల్లుల ఫైల్‌ను తిరస్కరించారు. అయితే ఈ బిల్లుల కోసం అక్రమార్కులు జోరుగా పైరవీలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

- రూ.8.75కోట్ల బిల్లుల ఫైల్ తిరస్కరణ
- గొర్రెల కొనుగోళ్లలో సక్రమంగా లేని డాక్యుమెంట్లు
- అత్యధికంగా దళారుల నుంచే కొనుగోలు చేసినట్లు అంచనా
- 50 యూనిట్లకు పైగా గొర్రెల కొనుగోళ్లపై అవినీతి మరక
- బిల్లులకోసం జోరుగా పైరవీలు చేస్తున్న అక్రమార్కులు

కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదిక ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గొర్రెల కొనుగోళ్లపై అవినీతి మరకపడింది. రెండున్నర నెలల క్రితం నల్లగొండ జిల్లాలో పశుసంవర్ధకశాఖ అధికారులు రూ.6కోట్ల బిల్లులను చెల్లించారు. వారంతా రైతులు కావడంతోనే బిల్లులు చెల్లించామని పశుసంవర్ధక శాఖ అధికారులు నివేదికను రూపొందించారు. మరో 50 యూనిట్లకుపైగా గొర్రెల కొనుగోళ్ల విషయం మాత్రం దళారుల నుంచే కొనుగోలు చేశారనేది తేటతెల్లం అయింది. ఇందుకు సంబంధించి డాక్యుమెంట్లు సక్రమంగా లేకపోవడంవల్లే ఆ బిల్లులు నిలిపివేసినట్లు తాజాగా పశుసంవర్ధకశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో రూ.8.75కోట్లకు పైగా బిల్లులను తిరస్కరించారు. దీంతో గొర్రెల కొనుగోళ్లలో అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. ఏసీబీతోపాటు ఈడీ అధికారులు, కాగ్ నివేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ చేసిన విషయం తెలిసిందే. దీంతో నల్లగొండ జిల్లాకు చెందిన ఓ ప్రభుత్వ అధికారినిసైతం అరెస్టు చేయడం,దీంతో ఆయన చెప్పిన విషయాల ఆధారంగా ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తుచేస్తే తవ్వే కొద్ది అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. గత బీఆర్ఎస్ హయాంలో 2017నుంచి గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం అప్పట్లోనే అబాసుపాలుకావడం ఆరోపణలు ఎదుర్కోవడంతో అనేక ఆటంకాల మధ్య కొనసాగింది.

బిల్లులను నిలిపి వేశాం

డాకుమెంట్లు సరిగా లేకపోవడంతో బిల్లులను నిలిపివేశాం. రూ.6కోట్ల బిల్లులను మాత్రం డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాతే చెల్లించాం. మిగతా డాక్యుమెంట్లు అన్ని సక్రమంగా లేకపోవడంతో బిల్లులు చెల్లించడంలేదు. ఇక 50 యూనిట్లకు సంబంధించిన బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ డ్యాకుమెంట్లను పరిశీలిస్తే తప్పులు ఉన్నట్లు తేలడంతో ఆపేశాం. నిబంధనల ప్రకారమే బిల్లులు చెల్లిస్తాం.

- రమేష్, జిల్లా పశుసంవర్ధకశాఖ, జేడీ నల్లగొండ

పెండింగ్ బిల్లుల కోసం జోరుగా పైరవీలు

ప్రస్తుతం పశుసంవర్ధక శాఖతోపాటు ఉన్నతాధికారుల వద్ద 50 యూనిట్లకుపైగా బిల్లులు చెల్లించాల్సిన ఫైల్ పెండింగ్‌లో ఉంది. గత ప్రభుత్వ హయాంలో గొర్రెల ధరలు పెరగడంతో ఒక్కో యూనిట్ ధరను రూ.1.75లక్షలకు పెంచారు. దీంతో ఆ 50యూనిట్లకు పైగా ఉన్న బిల్లు రూ.8.75కోట్లు ఈ బిల్లుకోసం దళారులు, అక్రమార్కులు పెద్ద ఎత్తున పైరవీలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే తిరిగి ఏసీబీ దూకుడుతో ఈ బిల్లుల చెల్లింపు వల్ల సమస్యలు వస్తాయని భావిస్తున్న అధికార యంత్రాంగం ఆ ఫైల్‌ను పక్కన పెట్టడమే కాకుండా డాక్యుమెంట్లను కూడా పూర్తిస్థాయిలో పరిశీలించగా అందులో పూర్తి లోపాలు ఉన్నట్లు గుర్తించారు. దళారులే రైతుల పేరిట యూనిట్లను కొనుగోలు చేయడం, దీనికితోడు...

- మిగతా 8వ పేజీలో...

బావలు సయ్యా..
మరదలు సయ్యా!

- సైసై.. రింబోలా... రింబోలా... రింబోలా
- ప్రతీ ఈవెంట్‌లోనూ ఆ సార్‌ది అదే పాట, అదే ఆట
- ఇదీ ఓ ట్రైనింగ్ సెంటర్‌లో పరిస్థితులు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో



నల్లగొండ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి):నిరుద్యోగులైన మహిళలకు శిక్షణ ఇప్పించి వారికి బ్యాంకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాల్సిన ఓ శిక్షణకేంద్రం వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. నెల రోజు ల శిక్షణ ఆరంభమై, చివరికి సర్టిఫికెట్లు తీసుకునే వరకూ ఇబ్బందులు తప్పడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. శిక్షణ ముగిసిన తర్వాత సదరు సార్ ఓ ఈవెంట్‌లా నిర్వహించి ప్రతీ ఈవెంట్‌లోనూ బావలు సయ్యా... మరదలు సయ్యా.... సైసై.. రింబోలా... రింబోలా... రింబోలా.... అనే పాటను పెట్టించి మహిళలను ఒత్తిడికి గురిచేసి తనతో ఆడిపాడాలంటూ వారితో డ్యాన్స్‌చేసి ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. తాము డ్యాన్స్ చేయలేమని చెబితే సర్టిఫికెట్లు ఇవ్వబోమని, రుణాలు రావని బెదిరించి వారు డ్యాన్స్ చేసేలా భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఆ సార్ చేసిన డ్యాన్స్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

మహిళలను వేధిస్తున్నట్లు..

జిల్లాకేంద్రంలోని ఓ ప్రధాన బ్యాంకుకు అనుబంధంగా కొనసాగుతున్న ట్రైనింగ్ సెంటర్‌లో మహిళలను లైంగికంగా వేధిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఆ ట్రైనింగ్ సెంటర్‌లో పనిచేసే మహిళా ఉద్యోగితోపాటు ట్రైనింగ్ కోసం వివిధ గ్రామాల నుంచి వచ్చే మహిళలను కూడా వేధిస్తున్నట్లు తెలిసింది. తిరిగి ఎవరైనా మహిళలు నిలదీస్తే వారిని టార్గెట్ చేసి పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసులు పెడుతున్నట్లు సమాచారం. గతంలో పనిచేసిన పలువురు డైరెక్టర్లు కూడా శిక్షణకు వస్తున్న మహిళలపై వేధింపులకు పాల్పడిన సందర్భాలూ ఉన్నాయి. మహిళల తో అసభ్యంగా మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వినికిడి. ఇదే విషయంపై ఇబ్బందులు ఎదురుకున్న మహిళ సమీప బంధువుకు తెలియజేయడంతో నాలుగు రోజుల క్రితం ట్రైనింగ్ సెంటర్‌కు వచ్చి అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని చితకబాదినట్లు తెలిసింది. బుధ, గురువారాల్లో సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. అయితే పోలీసులు మాత్రం తమకు ఇంకా ఫిర్యాదు రాలేదని, వస్తే విచారణ చేస్తామని పేర్కొంటున్నారు. షీటీమ్ వద్ద కూడా ఫిర్యాదు ఉన్నట్లు సమాచారం. అయితే పోలీసులు నిర్ధారణ చేయడం లేదు.

ప్రభుత్వ భిక్ష కాదు.. విద్యార్థుల హక్కు

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్



కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు

నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్కాలర్‌షిప్పులు ప్రభుత్వ భిక్ష కాదు.. విద్యార్థుల హక్కు అని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్లగొండ నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి కావొస్తున్నా, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇంత వరకు విడుదల చేయకపోవడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ మౌనేశ్వర్ చారి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శివ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షుడు హనుమాన్‌చారి, శంకర్, విజయ్, సాయి, శివ, పరమేశ్వర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరులో ఆందోళన నిర్వహిస్తున్న రైతులు

అదును దాటుతోంది సారూ..

- యూరియా దొరకక రైతుల ఇబ్బందులు
- రోజుల తరబడి సొసైటీ చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన
- పీఏసీఎస్‌ల వద్ద గంటల తరబడి క్యూలైన్‌లో బారులు

యూరియా కొరత తీరడంలేదు. అదును దాటుతున్నా యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సొసైటీల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడుతున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో నిల్చొని యూరియా తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

7



మఠంపల్లిలో యూరియా కోసం ఎగబడుతున్న రైతులు

సైన్స్ సెమినార్లతో శాస్త్రీయ దృక్పథం



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న వనం లక్ష్మీపతి

నల్లగొండటౌన్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి):శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను సైన్స్ సెమినార్‌ల ద్వారా తెలుసుకొంటూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకొని బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి అన్నారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్, టెక్నాలజీ మ్యూజియం బెంగళూరు, ఎస్‌సీఈఆర్‌టీ ఆదేశాల మేరకు గురువారం డైట్ క ళాశాలలో 'క్యాంటమ్‌ఏజ్' అనే అంశంపై నిర్వహించిన సైమినార్‌లో ఆయన మాట్లాడారు. సైన్స్ సెమినార్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

7

స్తూపం ఆవిష్కరణను
విజయవంతం చేయాలి

- పీసీసీ మాజీ అధ్యక్షుడు వీహెచ్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే సామేల్



కుక్కల దత్తత కార్యక్రమం రేపు

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నారాయణ అమిత్




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నారాయణ అమిత్

నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 13వ తేదీన కుక్కల దత్తత కార్యక్రమం నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) నారాయణ అమిత్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలి కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృష్ట్యా అవగాహనతోపాటు, వ్యాక్సినేషన్, కుక్కలపట్ల ప్రేమ, దయ చూపించే వారికి జిల్లాలో కుక్కల దత్తత కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 13న రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ సమీపంలో ఉన్న రామగిరి మునిసిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వివరించారు. కుక్కల దాడుల నివారణలో భాగంగా జిల్లాలో యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపడ్తామన్నారు. ఇదే తరహాలో మిర్యాలగూడలో సైతం రూ.50లక్షలతో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఇటీవల మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ శంకుస్థాపన చేశారని చెప్పారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వ్యాక్సినేషన్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు వారాల క్రితం దేవరకొండ డివిజన్‌లో చేపట్టిన అవగాహన కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నల్లగొండ మునిసిపాలిటీలోని రామగిరి మున్సిపల్ పార్క్‌లో 13వ తేదీ ఉదయం 7 గంటలకు కుక్కల దత్తత కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కుక్కలను దత్తత తీసుకోవాలన్నారు. కుక్కలు కావాల్సిన వారు మునిసి పల్ కమిషనర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 40వేల కుక్కలు ఉన్నట్లు తెలిసిందని, మరోసారి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో ఎన్ని కుక్కలు ఉన్నాయో తెలియజేస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉండాలి

మండల స్పెషల్ ఆఫీసర్, డీఈవో



విద్యార్థులతో ఆంగ్లం చదివిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి

హాలియా, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉంటూ హాస్టల్‌లో ఉండే పిల్లలను తమ సొంత బిడ్డల్లాగా చూసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి, అనుముల మండల స్పెషల్ ఆఫీసర్ భిక్షపతి వార్డెన్లకు సూచించారు. గురువారం హాలియాలోని ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్లు, కేజీబీవీ, కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉపకేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకొని కూరగాయలు, ఆకుకూరల మొక్కలు నాటాలని, వాటి ద్వారా వచ్చిన ఆకు కూరలు, కూరగాయలను వంటకు ఉపయోగించాలన్నారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో పాఠాలు చదివించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 7వ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయనవెంట మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, హాస్టల్ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలి

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల్లో విద్యాసేవ లందిస్తున్న ఉపాధ్యాయుల జీతాలు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అతితక్కువ వేతానాలకు పనిచేస్తున్న వారు ప్రైవేటు ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థుల నుంచి అధికమొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీను, అంజి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మాడ్గులపల్లి, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన కొమ్ము నాగయ్య బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మారుతి వెంకట్‌రెడ్డి గురువారం నాగయ్య మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సైదులు, రాఘవరెడ్డి, జనార్దన్, మోహన్, అశోక్, వెంకన్న, నగేష్, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● జడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు


ఆమనగల్లు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రావు

వేములపల్లి, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి బి.శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని ఆమనగల్లు జడ్పీ హైస్కూల్‌లో గురువారం ఆయన మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. ఏజెన్సీలు మధ్యాహ్న భోజన నిర్వాహకులు పలు జాగ్రత్తలు పాటించాలని, స్వచ్ఛమైన నీటితో, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనాన్ని వండి విద్యార్థులకు అందించాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో పాఠశాల పరిసరాలు సరిగా లేకుంటే విద్యార్థులు పలు సీజనల్ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉన్నందున పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ప్రత్యేక విద్యాబోధన చేయాలని అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో డి.జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ హేమలత, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతపల్లిలో జాతీయజెండా ఆవిష్కరణ


చింతపల్లిలో జాతీయజెండాను ఎగురవేసిన ఆర్యవైశ్యులు

చింతపల్లి, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాశ్వత జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు గురువారం ప్రారంభించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు స్వరాజ్య స్థాపన కోసం ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు దేశభక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సముద్రాల నగేష్, చెట్లపల్లి ప్రసాద్, దాచేపల్లి, మధు, ఆగీరు రవి, శ్రీనివాస్, నరేందర్, కొమిరిశెట్టి వినోద్, నాళ్ల శివ, సురేష్, కిశోర్, రాము, యాదయ్య, వెంకన్న, శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న డాక్టర్లు, లయన్స్‌క్లబ్ మిత్ర సభ్యులు

దేవరకొండ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ ఆఫ్ మిత్ర డైరెక్టర్ పగిడిమర్రి రఘురాములు అన్నారు. దేవరకొండ మండలం శక్రుతండాలో గురువారం లయన్స్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్యశిబిరాన్ని లయన్స్‌క్లబ్ మిత్ర మండల అధ్యక్షుడు ఇడెం రాములుతో కలిసి ఆయన ప్రారంభించారు. శిబిరంలో 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేశారు. డాక్టర్ హరినాయక్ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మిత్ర నిర్వాహకులు వనం శ్రీనివాసులు, అంజన్, మాజీ సర్పంచ్ సీత్యానాయక్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గౌడలకు నిర్ణీత మద్యం దుకాణాలు కేటాయించాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

మిర్యాలగూడటౌన్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలోని మద్యం దుకాణాల్లో 15శాతం గౌడలకు కేటాయించాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘ డివిజన్ అధ్యక్షుడు గుండు శ్రీరాములుగౌడ్ కోరారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు, మద్యం దుకాణాలు గౌడలకు కులవృత్తులుగా ఉన్నాయని, ఆయా వ్యాపారాల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తమకు 15 శాతం దుకాణాలను కేటాయించిందన్నారు. అయితే మద్యం సిండికేట్ వ్యాపారులు బినామీలతో టెండర్లు వేయించి దుకాణాలు కైవసం చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో 4 మద్యం దుకాణాలకు సంఘం సభ్యులు టెండర్లు వేస్తున్నారని, బినామీలు వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సురకారపు ఉదయభాస్కర్‌గౌడ్, పెద్ది సైదులుగౌడ్, ఐతగోని సత్యం, బెజవాడ దుర్గ, మహేష్, రాములు, బిక్షం, ఏడుకొండలు, ఈశ్వర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి వాసికి తెలుగులో డాక్టరేట్


షేక్ జావిద్

వేములపల్లి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన షేక్ జావిద్ తెలుగులో పీహెచ్‌డీ పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.చంద్రశేఖర్‌రావు పర్యవేక్షణలో ఒరియంటల్ తెలుగు విభాగం నుంచి 'తెలుగులో ముస్లింవాద సాహిత్యం సామాజిక వాస్తవికత' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ మేరకు జావిద్‌కు ఓయూ గౌరవ డాక్టరేట్ అందజేసింది. పేద కుటుంబంలో పుట్టి డాక్టరేట్ సాధించిన జావిద్‌ను గ్రామస్థులు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, నాయకులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్ అభినందించారు.

రాగిజావ ఉన్నట్టా? లేనట్టా?

» మూడు నెలలుగా విద్యార్థులకు అందని వైనం
» సెప్టెంబరు నుంచి పంపిణీ చేస్తామని ప్రచారం
» పాఠశాలలకు చేరని రాగిపిండి, బెల్లం


పాఠశాల ఆవరణలో రాగి జావ తాగుతున్న విద్యార్థులు (ఫైల్)


విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు గత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేసింది. గతేడాది ఏప్రిల్ వరకు పంపిణీ అరకొరగా సాగింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఆ జాడే లేదు. సెప్టెంబరు నుంచి పంపిణీ చేస్తారని ప్రకటించినా ఇంతవరకు పాఠశాలలకు రాగి పిండి, అందులో కలిపేందుకు బెల్లం పొడర్ పంపిణీ చేయలేదు. ఎప్పటి నుంచి పంపిణీ చేస్తారని పలువురు విద్యార్థులు తల్లిదండ్రుల ప్రశ్నిస్తున్నారు.

– (ఆంధ్రజ్యోతి, పెద్దఅడిశర్లపల్లి)

ఉమ్మడి పీఏపల్లి, గుడిపల్లి మండలాల్లో 4 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 36 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు రెండు ఆశ్రమ పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాల ఉన్నాయి. వీటన్నింటిలో కలిపి సుమారుగా 25 వందల మందికి పైగా బాలబాలికలకు విద్యనభ్యసిస్తున్నారు. అయితే ఈ పంపిణీ పథకాన్ని శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు వారి ఆధ్వర్యంలో అమలు చేస్తుండగా జావ తయారీకి వంట ఏజెన్సీలకు గ్లాసుకు రూ. 25 పైసలు చొప్పున ప్రభుత్వం పారితోషికం చెల్లిస్తుంది.

ఈ పథకం అమలుకు ప్రభుత్వం 60 శాతం, ట్రస్టు 40 శాతంతో నిధులు విడుదలకు ఒప్పందం జరిగింది. కానీ ఇంతవరకు ప్రభుత్వ నిధులు విడుదల కాకపోవడంతో ఈ పథకం నిలిచిపోయింది. ఈ పథకం అమలుకు నోచుకోక మూడు నెలలు గడవడంతో ఇకపై రాగి జావ పంపిణీ ఉంటుందో లేదోనని తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇంతవరకు స్టాకు రాలేదు



రాగిజావ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమే. ఈ ఏడాది ఇప్పటివరకు రాగిపిండి బెల్లం పంపిణీ చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారే అన్ని ఎమ్మార్సీలకు రాగి పిండి పంపిణీ చేసేవారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి ఎమ్మార్సీ నుంచి హెచ్‌ఎంలకు అందజేసేవాళ్లం. గతేడాది వరకు ఇలాగే కొనసాగింది. ఈ ఏడాది ఇంతవరకు రాలేదు. పిండి సరఫరా చేసిన వెంటనే విద్యార్థులకు అందిస్తాం.

– సముద్రాల శ్రీనయ్య, ఎంఈవో, గుడిపల్లి

తిరునగరు భార్గవ్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మాతృవియోగంలో ఉన్న మునిసిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్‌ను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరామర్శించారు. భార్గవ్ తల్లి మల్లీశ్వరమ్మ బుధవారం మృతి చెందగా, ఆమె అంత్యక్రియలు గురువారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మల్లీశ్వరమ్మ చిత్రపటానికి భాస్కర్‌రావుజయ దంపతులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ ప్రముఖులు, టీఎన్‌బీ ఫౌండేషన్ ప్రతినిధులు మల్లీశ్వరమ్మ మృతికి సంతాపం తెలిపారు.


మల్లీశ్వరమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి భార్గవ్‌ను పరామర్శిస్తున్న భాస్కర్‌రావు

దేవరకొండ డివిజన్‌లో భారీ వర్షం

● మాల్‌లో వ్యాపారస్థులకు ఇక్కట్లు


చింతపల్లి: పీటీనగర్‌లో దుకాణాల్లోకి చేరిన వర్షపు నీరు

చింతపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లో గురువారం గంట సేపు ఎడతెరపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో వ్యాపారస్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రెండు జిల్లాల కూడలి ప్రముఖ విద్యా వ్యాపార కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న వెంకటేశ్వరనగర్(మాల్)లోని సాగర్ హైదరాబాద్ రహదారికి ఇరువైపులా రెండు ప్రధాన మురికి కాల్వల నిర్మాణ పనులు పూర్తి చేయలేదు. దీంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో వర్షం కురిసినప్పుడల్లా వరద నేరుగా వ్యాపార సముదాయాల్లో చేరుతుంది. దీంతో వ్యాపారస్థులకు ఆస్తి నష్టం కలుగుతుంది. డ్రైనేజీల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వారు పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు కాల్వల నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ ప్రారంభించి కాల్వల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

డిండి: డిండి మండలంలో భారీ వర్షం కురిసింది. గురువారం ఉదయం 9.30 గంటలకు మొదలైన వర్షం మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఎడతెరిపి లేకుండా కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. కందుకూరు - నిజాంనగర్ మధ్య వర్షానికి రోడ్డు తెగిపోయింది. నగరదుబ్బతండాకు చెందిన కరంటోడి బిచ్చి ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీనివాస్ తండాకు చేరుకొని బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, వంట సామగ్రిని అందజేశారు.


భారీ వర్షానికి తెగిపోయిన నిజాంనగర్‌రోడ్డు

నిడమనూరులో జలకళ

● భారీవర్షాలకు పొంగుతున్న వాగులు ● మత్తడి దుంకుతున్న చెరువులు


అలుగుపోస్తున్న నిడమనూరు చెరువు

నిడమనూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): నిడమనూరు మండలంలో ఇటీవల కురుస్తున్న భారీవర్షాలకు పలు గ్రామాల్లోని చెరువులు పూర్తి స్థాయిలో నిండి అలుగులు పోస్తున్నాయి. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు లో లెవెల్ కెనాల్(ఎల్‌ఎల్‌సీ)లో కూడా నీరు ఉన్నందున చెరువులు జలకళను సంతరించుకున్నాయి. ఆయకట్టు, నాన్‌ఆయకట్టు గ్రామాల్లోని చెరువులు పూర్తిగా నిండి నిండుకుండను తలపిస్తున్నాయి. మండల కేంద్రంలోని నల్లచౌట చెరువు పూర్తి స్థాయిలో నీటితో నిండి అలుగు పోస్తుంది. చెరువు నీటిని కిందికి వదులుతున్నప్పటికీ వర్షాల కారణంగా నిండుగా కనిపిస్తుంది. గొలుసుకట్టు చెరువులు కావడంతో పైనుంచి వరద ఉధృతంగా వస్తున్నందున కింది చెరువులు సైతం పూర్తి స్థాయిలో నిండాయి. వివిధ గ్రామాల్లోని చెరువులు పూర్తిగా నిండి అలుగు పోస్తూ కనువిందు చేస్తున్నాయి. నిడమనూరు, తుమ్మడం గ్రామాల చెరువులు అలుగు పోస్తున్న తీరు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అదేవిధంగా వివిధ గ్రామాల్లోని వాగులు సైతం పొంగి కల్వర్టుల మీదుగా ప్రవహిస్తున్నాయి. నిడమనూరు చిలుకల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బంకాపురం కల్వర్టు మీదుగా వరద నీరు ముంచెత్తింది. అదే విధంగా ఊట్కూరులో వాగు పొంగి ప్రవహిస్తుంది. ఊట్కూరులో వాగు ఉధృతంగా ప్రవహించి వరద నీరు ముంచెత్తడంతో బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు తెగిపోయిన విషయం విదితమే. నిడమనూరులోని చిలుకల వాగు పొంగి వరద నీరు ముంచెత్తడంతో బంకాపురం కల్వర్టు దెబ్బతింది. కల్వర్టు మీదుగా వరద నీరు ప్రవహిస్తుండటంతో నిడమనూరు మీదుగా బంకాపురం, వెనిగండ్ల తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాగా నిడమనూరు-బంకాపురం గ్రామాల నడుమ చిలుకల వాగుపై ఏళ్ల క్రితం నిర్మించిన కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో గతంలో కురిసిన వర్షాలకు అనేకసార్లు తెగిపోయింది. ఊట్కూరులోని డైవర్షన్ రోడ్డు తెగిపోవడంతో ఊట్కూరు నుంచి నందికొండవారిగూడెం, గౌండ్లగూడెం, సోమారిగూడెం, ముప్పారం తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

సమస్యలను పరిష్కరించేందుకే 'జనహిత'


దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో డ్రైనేజీకాల్వ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే జనహిత మార్నింగ్‌వాక్ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో గురువారం జనహిత మార్నింగ్‌వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డొడ్డి రాంమోహన్ ఇంటి ఖాళీ స్థలంలో చెత్త వేస్తుండటంతో దుర్వాసన వస్తోందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డులో నిర్వహిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గిరిజన హాస్టల్‌ను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? ఏమైనా సమస్యలున్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డులో పర్యటించి పలు సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడారు. దేవరకొండ పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డుల్లో మార్నింగ్‌వాక్ నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఆయన వెంట ఆర్డీవో రమణారెడ్డి, మునిసిపల్ ఏఈ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్‌గౌడ్, మునిసిపల్ మాజీ చైర్మన్లు ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్, నాయిని మాధవరెడ్డి, అధికారులు, కాలనీవాసులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

దేవరకొండ: దేవరకొండ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ 8వ వార్డులో రూ.65లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 10వ వార్డులో రూ.1.04 కోట్లతో నిర్మించనున్న మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. మినీ ట్యాంక్‌బండ్ పూర్తయితే ప్రజలకు ఆహ్లాదకరంగా మార్నింగ్‌వాక్ నిర్వహించుకునేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. మునిసిపాలిటీలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, అన్ని కాలనీలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ రాజు, మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నాయకులు జాన్‌యాదవ్, వడ్త్య దేవేందర్‌నాయక్, పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేష్‌గౌడ్, జయప్రకాష్, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందించడంలో విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న పాదూరి శశిధర్‌రెడ్డి

వేములపల్లి, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమైన యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రాజెక్టులోకి ముందస్తుగా నీరు రావడంతో ఆయకట్టు రైతులు వరి నాట్లు జోరుగా వేశారని అన్నారు. నాట్లు వేసి నెల రోజులవుతు న్నా మొదటి దశకు అవసరమైన యూరియాను అందించడంలో విఫలమైనట్లు తెలిపారు. ఇప్పటికే బోరుబావుల ఆధారంగా వేసిన పంట పొలాలు పొట్ట దశకు వస్తున్నా యూరియా వేయకపోవడంతో పంట దిగుబడిపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులోకి తీసుకురాకపోతే పీఏసీఎస్ కేంద్రాల వద్ద ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు రొండి శ్రీనివాస్, పాల్వాయి రాంరెడ్డి, వడ్డెగాని సైదులు, కోడిరెక్క వెంకన్న, నర్సింహారావు, ఎల్లయ్య, వెంకన్న, రేనయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే యూరియా కొరత


మాట్లాడుతున్న వెంకన్న

మిర్యాలగూడ టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని టీడీపీ మండల అధ్యక్షుడు చిలుకల వెంకన్న ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సరిపడా యూరియా అందించలేని దీన పరిస్థితిలో కాంగ్రెస్ పాలన సాగిస్తుందని విమర్శించారు. పెద్దకారు రైతులు ట్రాక్టర్ల కొద్దీ యూరియా తీసుకెళ్తుండగా, చిన్నకారు రైతులు నాలుగైదు బస్తాలకు నానా తిప్పలు పడాల్సి వస్తోందన్నారు. యూరియా అక్రమ రవాణా జరుగుతున్నా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు విభాగం నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి


అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న వెంకటేశం

అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి టి.వెంకటేశం అన్నారు. మండలంలోని గోన్యాతండాలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బా లింతలు, చిన్నారులకు పోషకాహారంతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రీస్కూల్ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాతంగి రమేష్, పంచాయతీ కార్యదర్శి సీహెచ్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

తీగలాగితే డొంక కదిలింది

(5వ పేజీ తరువాయి)

అక్రమాలకు పాల్పడటం బయటకు వచ్చింది. పశుసంవర్ధక శాఖలోకి వివిధ శాఖల అధికారులు డిప్యుటేషన్‌పై వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్, ప్రకాశం జిల్లాతోపాటు కర్నాటక రాష్ట్రంలోని బీదర్‌లో కూడా దళారుల నుంచి పెద్ద ఎత్తున యూనిట్లను కొనుగోలు చేసినట్లు అప్పట్లోనే విమర్శలొచ్చాయి. డాక్యుమెంట్లు సరిగాలేని ప్రస్తుత పరిస్థితుల్లో బిల్లులు చెల్లిస్తే సంబంధిత శాఖ అధికారులకు ఇబ్బందులతో పాటు ఏసీబీకి సైతం దృష్టి సారించే అవకాశాలు ఉండటంతో దళారులకు చెక్ పెట్టినట్లయింది.

యూనిట్లపై గోప్యత

కాగ్ నివేదికలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్కో దళారినుంచి 150 నుంచి 200 యూనిట్ల గొర్రెలను కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కేవలం 20 మంది దళారులు 1,130 యూనిట్లు అంటే 23,730 గొర్రెలను కొనుగోలు చేసి అధికారులు అడ్డంగా దొరికిపోయారు. దీనితోనే ఏసీబీ, ఈడీ అధికారులు ఉమ్మడి నల్లగొండ జిల్లాపై దృష్టిసారించి విచారణ చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రస్థాయి నుంచి అప్పట్లో ఉన్నతాధికారి ఒకరు జిల్లాస్థాయి అధికారులకు ఫోన్ చేసి ఫలానా సంస్థ, ఫలానా వ్యక్తుల నుంచి గొర్రెలను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడంతో ఈ అక్రమాల తతంగం సాగింది. గత కొన్నేళ్ల క్రితం రూ.18కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని, బిల్లులు పెట్టిన అధికారులు ప్రస్తుతం మాత్రం బిల్లుల విషయంతోపాటు గొర్రెల యూనిట్లను కూడా గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుంది. ఇప్పటికే రూ.6కోట్ల బిల్లులు చెల్లించిన అధికార యంత్రాంగం ఇక 50 యూనిట్లకు మాత్రమే చెల్లించాల్సి ఉందని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. మొత్తంగా ఎన్ని యూనిట్ల బిల్లు, ఎంత చెల్లించాలనే దానిపై స్పష్టత ఇవ్వకుండా అధికారులు దాటవేసే ధోరణి అవలంబించడం గమనార్హం. అధికార యంత్రాంగమే డాక్యుమెంట్లు సక్రమంగా లేవని బిల్లులు నిలిపివేశామని పేర్కొన్నప్పుడు దాగుడు మూతలు ఆడటం ఎంత వరకు సమంజసమనే ప్రశ్న తలెత్తుతోంది.

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : కొత్తలోక, వెంకటేశ్వర: ఘాటి రాఘవ: మదరాసి, విగ్రోస్: కొత్తలోక, మదరాసి,ఘాటి, లిటిల్ హార్ట్స్, దేవరకొండ : మనోజ్ : వార్ 2 మైత్రి వెంకటేశ్వర : కూలీ